వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 11, జూన్ 2024 16 పేజీలు



# మంచినీటి సరఫరా ప్రక్రియకు పక్కాగా సర్వే జరగాలి



16వ పేజీలో

### రానున్న 10 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి కావాలి
### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*గణపురం, ప్రభాతవార్త*

సర్వే ప్రక్రియ పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం గణపురం మండలంలోని కర్కపల్లి ఎస్సీ కాలనిలో నేటి నుండి ప్రారంభమైన మంచి నీటి సరఫరా సర్వే ప్రక్రియను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా

# ప్రజాపరిపాలనపై సీఎం ఫోకస్

### రాష్ట్రంలో కుల గణనకు కసరత్తు
### విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
### అధికారులకు ఆదేశాలు



9వ పేజీలో

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంతో పాటు ఇక ప్రజాపరిపాలనపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. గత మూడు నెలలుగా ఎంపి ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వలన సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించలేక పోయాడు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రజాపరిపాలనపై అభయహస్తం పథకాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో చర్చించి ఆదేశాలు ఇస్తున్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో కుల గణనపై దృష్టి సారించాలని రాష్ట్ర బీసీ కమీషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సోమవారం బీసీ కమీషన్ చైర్మన్ డా.వకలబరణం కృష్ణమోహన్ వారి కమిటీ సభ్యులతో మేదావులు, ప్రజా సంఘాలు, కుల సంఘ నేతలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వారి అభిప్రాయాలను కోరారు. త్వరలోనే రాష్ట్రంలో కుల గణన కోసం అన్ని వర్గాలతో చర్చించి న్యాయపరమైన చిక్కులు రాకుండా కుల గణన చేపడు తామని బీసీ కమీషన్ వెల్లడించింది. విద్యపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలని

# గుట్టుగా గుట్కా..



2వ పేజీలో

### నిషేధం విధించినా డోంట్ కేర్..?
### వరంగల్ కేంద్రంగా అక్రమ దందా
### ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు
### రోజుకు రూ.కోటిపైగా వ్యాపారం
### యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్‌కు
### అటకెక్కిన నియంత్రణ
### మాముళ్ల మత్తులో అధికారులు



*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిషేధిత గుట్కా, పాన్‌మసాల అమ్మకాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మే 24 నుంచి గుట్కా, పాన్ మసాలాలపై ఏడాది పాటు నిషేధం విధించింది. నిషేధం అమల్లోకి వచ్చినప్పటికీ మార్కెట్‌లో గుట్కా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలో రోజుకు కోటి రూపాయలకు పైగా అమ్ముడు పోతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వరంగల్ జిల్లా కేంద్రంగా కొందరు అక్రమ వ్యాపారులు టన్నుల కొద్ది గుట్కాలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుని పట్టణ

# తప్పిన ముప్పు

2లో..

### మావోయిస్టులు అమర్చిన బూబీట్రాప్స్ వెలికితీత



### మావోల దుశ్చర్యల వలన ఇబ్బందులకు గురవుతున్న సామాన్య ప్రజలు
### ఓఎస్డీ సాయి మనోహర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్

*ములుగు క్రైమ్ ప్రభాతవార్త :*

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని అటవీ ప్రాంతాల్లో భద్రతా బలగాలను హతమార్చడమే

# ప్రమాదంలోకి నెంపుతున్న 'ప్లాస్టిక్'

2లో..

- ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు
- పల్లెలు, పట్టణాలలో పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకం
- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రభుత్వ చర్యలేవి
- హోటల్స్‌లో హానికర టీగ్లాసులను నిషేదించాలి

*నెల్లికుదురు, ప్రభాతవార్త*

ప్రకృతిలో సమాజ సిద్ధంగా లబించే పదార్ధాలు కాకుండా కృత్రిమంగా తయారుచేసే అణుపుంజాలతో తయారయ్యేవాటినే పాలిమర్సు అ ంటారు. ప్లాస్టిక్ తయారిలో మాములుగా వాడే మూలపదార్ధం ముడి చమురు(క్రుడ్ అయిల్). ప్లాస్టిక్ తయారికి కావల్సి న ముడిపదార్ధాలు పొందటానికి ముడిచమురును సూమారు 4వందల డిగ్రీ సెల్సి యిస్ వద్ద వేడి చేస్తారు. ఇందులో లబించే నాప్తా అనే పదార్ధాన్ని తిరిగి 8వందల డిగ్రీ సెల్సి యిస్ వరకు



# ప్రమాదంలోకి పంపుతున్న 'ప్లాస్టిక్'

మొదటి పేజీ తరువాయి

వద్ద వేడి చేస్తారు.ఇందులో లబించే నాప్తా అనే పదార్ధాన్ని తిరిగి 8వందల డిగ్రీ సెల్సియస్ వరకు వేడిచేసి,వెంటనే 2వందల డిగ్రీ సెల్సియస్ వరకు చల్లార్చుతారు.ఇలా చేసినప్పుడు వచ్చే మోనోమర్స్ అనే చిన్నచిన్న అణువులు ఒకదానితో ఒకటి కలిసి శక్తివంతమైన,పొడవైన పాలిమర్ అనే గొలుసులు ఏర్పాడతాయి.ఈ పాలిమర్లకు వివిద రసాయనాలు కలుపడం వలన వేర్వేరు ధర్మాలు కలిగిన కృతిక్రమపద్దార్ధం అంటే "ప్లాస్టిక్ పదార్ధాలు" తయారౌతాయి.ఇలా ప్లాస్టిక్‌తో తయారుచేసిన క్యారీ బ్యాగులతో సహా,నిత్యం గృహ అవసరాలకోసం వినియోగిస్తున్న సంచులన్నీ భూమిలో కరిగి పొవడానికి ఎన్నో సంవత్సరాలు పడ్తుంది.ప్లాస్టిక్ స్వతహాగా విషపూరితం కాదు,కానీ ప్లాస్టిక్‌ను ఉపయోగించి తయారుచేసే వివిద రంగులతో ఆకర్షనీయంగా తళతళలాడే వివిద రకాల ప్లాస్టిక్ సంచులను (కాడ్మియం,సీసం)వంటి విషపూరిత దాతువులతో తయారుచేయడంతో ఇవి హనికరంగా మారుతున్నాయి.ఇవన్నీ కూడ అయా సంచులలో సమ్మేళమైన ధాతువులు వాటిల్లో మనం వివిద రకాల ఆహారపదార్ధంల తోపాటు పలువాటిల్లో ఉపయోగిస్తుండటంతో ధాతువులన్నీ శరీరంలోకి చేరి వివిద రకాల ఆరోగ్య సమస్యలను తెచ్చిపెట్టె ప్రమాధం ఉందని శాస్త్రవేత్తలు చేప్పున్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ పర్యావరణానికి పెద్ద సమస్యగా మారింది.ప్లాస్టిక్ వాడకంలేని పర్యవరణాన్ని ప్రపంచం కోరుకుంటు ఒది.ప్రతి రోజు ప్రతి చిన్న వస్తువును కొనుగోలు చేసినా,క్యారి బ్యాగ్ రూపంలో వాడకం పెరిగి పోతుం డటంతో,తెలియకుండాను ప్రమాధాన్ని మనకుమనమే వెంటతెచ్చుకుంటున్నా సంగతిలా ఉంది.ప్లాస్టిక్ సంచులను సరిగ్గా పారవేయకపోతే ఇవన్నీ పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా డ్రైనేజీ వ్యవస్థలోకి చేరి నీటికి అడ్డుపడటంతో అపరిశుభ్రమైన వాతావరణాన్ని కలుగచేస్తు నీటి ద్వార వచ్చే వ్యాదులకు నాందిపలుకుతున్నాయి.ఇదే విదంగా ప్లాస్టిక్ డ్రైనేజీలోనే కాకుండా భూమిలో చేరి ఇంకిపోకపోవడంతో విషదా తువులన్నీ అయా ప్రదేశాలో ్లని భూమితోపాటు నీటిలో చేరి విషతుల్యం చేస్తు సకల జీవుల ఆరోగ్యాల మీద ప్రభావం చూపుతున్నాయి.ప్రపంచ పర్యవరణ ధినోత్సనం : ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచంలోని ప్రజలు పర్యరవణంపై దృష్టి మల్లించి. పర్యావరణం దెబ్బతింటే వచ్చే అనార్ధాలను ప్రజలకు తెలియచేస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జరుపుకునే ధినోత్సవమే పర్యవరణ ధినోత్సవం.

**ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రభుత్వ చర్యలేవి...?**

ప్లాస్టిక్‌పై ప్రభుత్వం ప్రజలను చైతన్యవంతం చేయాలి : నేటి సమాజంలో ప్లాసిక్‌పై అవగాహాణ లేకుండా అనేకమంది ప్రజలు ఉన్నారు.వీరందరికి ప్లాపిక్ వాడితే నష్టాలు ఉన్నాయని తెలియదు.అలాంటప్పుడు ప్రభుత్వం ప్రత్యేకంగా కళాజాత బృందాలతో ప్లాసిక్‌వాడకం వలన వచ్చే నష్టాలను ప్రజలకు అర్ధమయ్యే రీతిలో చైతన్య వంతులను చేయాలి.అదే విదంగా ప్లాస్టిక్ సంచులకు బదులుగా జనపనార లేదా క్లాత్‌తో తయారు చేయించిన సంచులనే విని యోగించాలని అదే విదంగా హోటల్స్‌లో హానికర టీగ్లాసులను తొలగించాలని హుకుం జారీ చేయాలి.వాతరవణ సమతుల్యత కోసం ఆడవులను పెంచెందుకుగాను ప్రభుత్వం చేపట్టిన హరితహార కార్యక్రమంలో ప్రతిఒక్కరు మొక్కలను నాటుదాం.హరితహారంలో పాలు పంచుకుందాం, ప్లాస్టిక్ తరిమేద్దాం,పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రతి ఒక్కరు అలోచించి,ప్రభుత్వమే కాకుండా ప్రతి ఒక్కరు మందుకు రావాలి, ఊరువాడల హరితహారంతో ఆకుపచ్చని,స్వచ్ఛభారత్‌కై స్వచ ్ఛంధంగా ఉద్యమించాలి.

# గుట్టుగా గుట్కా

మొదటి పేజీ తరువాయి

శివారు గోదాములలో రహస్యంగా నిల్వ ఉంచి అమ్మకాలు జరుపుతున్నారు. నిషేధం లేనప్పటి కంటే, ప్రస్తుతం అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు రూ.కోట్లు గడిస్తున్నారు. అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు తమ స్వప్రయోజనం కోసం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.

**ఆరోగ్యానికి హానికరం..**

గుట్కా తినడం వల్ల ఆరోగ్యానికి హానికరం. గుట్కా, పాన్ మసాల తయారీదారులు అత్యంత హానికరమైన పురుగు మందు రసాయనాలు కలిపి తయారు చేయడంతో ప్రజలు కేన్సర్, నరాల బలహీనత లాంటి వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం ప్రజారోగ్య ప్రయేజనాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ పొగాకు, నికోటినులను కలిగి ఉన్న గుట్కా, పాన్‌మసాలాలను రాష్ట్ర ప్రభుత్వం మే 24వ తేదీ నిషేధం విధించినట్లు ప్రకటించింది. రాష్ట్రంలో ఏడాది పాటు నిషేధం అమల్లో ఉంటుంది.

**అధిక ధరలకు విక్రయం..**

నిషేధాన్ని అడ్డుపెట్టుకుని కొందరు వ్యాపారులు అధిక ధరకు రహస్యంగా గుట్కాలు విక్రయిస్తూ రూ.కోట్లు గడిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గుట్టుగా ఈ వ్యాపారం సాగుతుంది. అలాగే నిషేధం పేరుతో రేట్లు మరింత పెంచి అధిక లాభాలు గడిస్తున్నారు. నిషేధం లేనప్పుడు రూ.20కి మూడు విమల్ గుట్కా అమ్మేవారు. ఇపుడు నిషేధం ఉందని రూ.20కి రెండు విక్రయిస్తున్నారు. ఒక విధంగా గుట్కా విక్రయాలపై నిషేధం లేనప్పుడు కంటే, నిషేధం ఉన్నప్పుడే వ్యాపారులు రూ.కోట్లు గడిస్తున్నారు. నిషేధం అడ్డుపెట్టుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

**వరంగల్ పట్టణం కేంద్రంగా..**


నిషేధం విధించినా ఇనాళ్ల ఈ బిజినెస్‌లో ఉన్న వ్యాపారులు యధాతథంగా గుట్కాలను దర్జాగా విక్రయిస్తున్నారు. ప్రధానంగా వరంగల్‌లో గుట్కా డాన్‌లుగా పిలువడే కొందరు వ్యాపారులు మూడు గుట్కాలు.. ఆరు పన్ మసాలాలు అనే చందంగా వ్యాపారం చేస్తూ రూ. కోట్లు గడిస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ పట్టణం కేంద్రంగా కొందరు బడా వ్యాపారులు టన్నుల కొద్ది గుట్కాలను ఇతర ప్రాంతాల నుంచి దిగుబడి చేసుకుని నగర శివారు గోదాములలో రహస్యంగా నిల్వఉంచి అమ్మకాలు జరుపుతున్నారు. వీటిని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ పట్టణ కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలైన మమబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, హనుమకొండ, జనగామ పట్టణ కేంద్రాలకు గుట్టుగా తరలించి అక్కడి నుంచి మారుమూల ప్రాంతాలకు చేరుస్తున్నట్లు సమాచారం. నిషేధిత గుట్కా, పాన్‌మసాలా ఉత్పత్తుల అమ్మకాలు జోరుగా సాగుతున్నా ఈ దందాను అడ్డుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టకపోవడం ప్రస్తుతం చర్చనీయమైంది. వీటికి కళ్లెం వేయాల్సిన సంబంధిత అధికారులు తూతు మంత్రంగా తనిఖీలు చేస్తుడడంతో దొరికిన వారు దొంగలు.. దొరకని వారు దొరలు అనే పరిస్థితిలా తయారైయింది. అలాగే ఈ గుట్కా అక్రమ వ్యాపారులకు పోలీస్‌శాఖలోని కొందరు అధికారులు కూడా సహకరిస్తున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుట్కా వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# తప్పిన ముప్పు

మొదటి పేజీ తరువాయి

లక్ష్యంగా చేసుకుని ఆదివాసీలు సంచరించే ప్రదేశాల్లో అమర్చిన బూబీట్రాప్స్‌ను పోలీసులు వెలికి తీసారు. మండంలోని పూసుగుప్ప అటవీ ప్రాంతం, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుగా గల ప్రాంతాలలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం స్పెషల్ పార్టీ ఛత్తీస్‌ఘడ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా సోమవారం ఏరియా డామినేషన్ చేపట్టారు. ఏరియా డామినేషన్ ఆపరేషన్‌లో పోలీసులను హతమార్చడమే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు సరిహద్దు ప్రాంతాల్లోని ఆదివాసీలు వారికి సంబంధించిన జంతువులు సంచరించే ప్రదేశాలలో అమర్చిన 70 బూబీట్రాప్స్‌ను గుర్తించారు. మావోయిస్టులు గుంతలు తవ్వి ఏర్పాటు చేసిన 70 బూబీ ట్రాప్స్ నుంచి 4396 పదునైన ఇనుప కడ్డీలను తొలగించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు, ఆదివాసీలకు మంచి చేస్తున్నామని చెబుతూ వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టీ.సాయిమనోహర్ భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సంయుక్తంగా ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా





వారు మాట్లాడుతూ .. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అమాయకపు ఆదివాసీ ప్రజలు మావోయిస్టుల దుశ్చర్యల వలన నిత్యం బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆదివాసీలు, జంతువులు సంచరించే ప్రాంతాలలో వారు అమర్చిన ఐఈడీలు, బూబీట్రాప్స్ వలన ఇప్పటికే చాలా మంది ప్రాణాలను కోల్పోవడం, తీవ్రంగా గాయాలపాలవ్వడం జరుగుతుందని అన్నారు. కావున సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల ములుగు జిల్లా వెంకటాపురం ఏరియాలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు అనే వ్యక్తి మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మరణించడం జరిగిందని, ఆదివాసీల కోసమే మా పోరాటం అంటూ నీతులు వల్లించే మావోయిస్టు నాయకులు వ్యవసాయ రీతా అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా సంచరించే ఆదివాసీలకు తీవ్ర నష్టం కలిగేలా చేస్తున్నారన్నారు. సరిహద్దు ప్రాంతాలలో నివసించే ఆదివాసీ ప్రజలకు జరిగే నష్టానికి పూర్తి బాధ్యత మావోయిస్టు పార్టీ వహించాలని అన్నారు. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ సారధ్యంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# బిసిజి వ్యాక్సిన్‌పై అవగాహన

## -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

మహబూబాబాద్, ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని పత్తిపాక రోడ్‌లో ఉన్న ఐఎంఏ హాల్లో సోమవారం అడల్ట్ బిసిజి వ్యాక్సిన్‌పై అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 18సంవత్సరాలు నిండిన వారందరికి బిసిజి టీకా అందించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని పేదలకు ఉచితం బిసిజి వ్యాక్సిన్ అందించేందుకు అవసరమైన కార్యాచరణ తయారు చేయాలన్నారు. బిసిజి వ్యాక్సిన్ సార్వత్రిక వ్యాదికి నిరోధక టీకాగా చిన్నపిల్లలకు ఇచ్చేదని, పెద్దవారికి అడల్ట్ డోస్ ఇస్తారని ఎలాంటి అపోహాలు పడొద్దని సూచించారు. ఇట్టి వ్యాక్సిన్‌ను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్‌నెస్ వ్యాక్సినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాక్సిన్ ఎవరేవరికి ఇవ్వాలనేది సర్వే ఆధారంగా గుర్తించనున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రశాంతి, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్, ఎన్‌టిఈపి కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ బిందు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, కెవి రాజు, వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, డిడియం సౌమిత్, నీలిమశ్వేత, అశోక్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

# డయాగ్నోస్టిక్ సెంటర్లు రిజిస్ట్రేషన్ అయి ఉండాలి

## -జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

మహబూబాబాద్, ప్రభాతవార్త



జిలాల్లో పలు ఆసుపత్రుల్లో ఉన్న డయాగ్నోస్టిక్ సెంటర్లన్ని రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండాలని రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి హెచ్చరించారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని పలు ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పట్టణంలోని హాసిని ఫిజియోథెరఫి క్లినిక్, అరవింద హాస్పిటల్, రమేష్‌చంద్ర మల్టీస్పెషాలిటి డెంటల్ హాస్పిటల్, కీర్తి హాస్పిటల్ తదితర ఆసుపత్రులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్- 2010ప్రకారం ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి హాస్పిటల్ నందు ఓపి, సర్జరిలు వైద్య పరమైన సేవలకు రేట్ల పట్టికలు పెట్టాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పని చేస్తున్న సిబ్బంది వివరాలను, విద్యా పరమైన అర్హతలు మొదలైనవి జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇవ్వా లని ఆదేశించారు. ఆమె వెంట డిపిహెచ్ ఎన్‌వో కావేటి మంగమ్మ, మహేందర్‌రెడ్డి, ఆరోగ్య విద్యాబోధకులు ఉన్నారు.

## స్మార్టు సిటీ అభివృద్ధి

# పనులకు టెండర్లు ఖరారు

## సిడిఎంఏఈ ఎస్‌సిలతో సమావేశం

పోచమ్మ మైదాన్, జూన్ 10, ప్రభాతవార్త



బల్దియాకు చెందిన పలు స్మార్టు సిటీ అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు చేసినట్టు గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండిసిఈఓ జిడబ్ల్యు ఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. సోమవారం హైదరా బాద్‌లో ఇందుకు సంబంధించిన సమావేశం సిడిఎంఏ ఈఎన్‌సి ఆధ్వర్యంలో జరిగిందని తెలిసిన కమిషనర్ మాట్లాడుతూ ఈ టెండర్ల ప్రక్రియ ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిలిచి పోయిన క్రమంలో తిరిగి ప్రారంభించడం జరిగిందని ఇందులో ఈఎన్‌సి చైర్మన్‌గా జిడబ్ల్యుఎస్‌సి సిఎల్‌ఎండి సిఈఓ బల్దియా కన్వీనర్‌గా సభ్యులుగా సిడిఎంఏ హన్మకొండ కలెక్టర్లు సభ్యులుగా వ్యవహరించారని ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నగరానికి చెందిన రూ.120 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు 21 అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిఎంఏ దివ్య దేవరాజన్ ఎస్ జియాఉద్దిన్, హన్మకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఎస్ఇ ప్రవీణ్ చంద్ర పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలల ఉమ్మడి బడిబాట

*గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త*



గూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నతపాఠశాలల ఉపాధ్యాయులు సోమవారం ఉమ్మడిగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 6 నుండి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు స్కూల్ యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలన్న సందేశంతో ఈ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండలంలో ఈనెల 6న ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించగా ఆరోజు నుండి గ్రామాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కలిగిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కూడా గూడూరులో బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి అవగాహన కలిగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం ద్వారా ఒనగూరే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు సదాశివ, సుజాతలతో పాటు ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామి, ఉపాధ్యాయబృందం, అంగన్వాడీ టీచర్లు, సిఆర్పీలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త*



మండలంలోని కొల్లాపురం గ్రామానికి చెందిన వాసం వెంకటేష్ అనే యువకుడు రెండు రోజుల క్రితం మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సోమవారం పరామర్శించారు. స్థానిక పార్టీ నాయకులతో కలిసి వెంకటేష్ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే తొలుత ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. విలపిస్తున్న తల్లిదండ్రులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# భగీరథ నల్లాల సర్వేను పరిశీలించిన డిపిఓ

*గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త*



మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లాల ఏర్పాటుపై నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పంచాయతి అధికారి హరిప్రసాద్ పరిశీలించారు. ఈమేరకు గూడూరు గ్రామపంచాయతి కార్యాలయాన్ని సోమవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించిన డిపిఓ హరిప్రసాద్ పంచాయతి కార్యదర్శి భీమానాయక్‌తో కలిసి పట్టణంలోని పలు వీధుల్లో పర్యటించారు. మిషన్ భగీరథ ద్వారా పంచాయతి పరిధిలోని నివాసగృహాలకు మంచినీటి సరఫరా జరుగుతుందా లేదా అనే అంశాలపై ఈ సర్వే కొనసాగిస్తున్నారు. ప్రతి ఆవాస ప్రాంతంలో ఇంటింటికి వెళుతున్న పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది ఆ ఇంట్లో భగీరథ నల్లా కనక్షన్ ఉందా లేదా...గృహంలో నివసిస్తున్న కుటుంబసభ్యుల సంఖ్య తదితర వివరాలు సేకరిస్తున్నారు. కాగా ఈ సర్వేను గూడూరులో పరిశీలించిన డిపిఓ దానికి సంబంధించిన పలు సూచనలను పంచాయతి కార్యదర్శులకు తెలయజెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లో వివరాలు సేకరించి ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. నిర్ధేశిత గడువులోగా ఈ సర్వే పూర్తి చేయాలని కోరారు.

# పొనుగోడు బిపిఎం సస్పెన్షన్

## స్వాహా చేసిన సొమ్ము రికవరీ
## గ్రామాన్ని సందర్శించిన పోస్టల్ ఎస్పీ

*గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త*

ఉపాధి హామీ కూలీ కుటుంబాల కూలీ డబ్బులను దొడ్డిదారిన స్వాహా చేసి తప్పించుకుపోయిన మండలంలోని పొనుగోడు బిపిఎం శరత్‌బాబును పోస్టల్ అధికారులు విధుల నుండి సస్పెండ్ చేసారు. అతడు అక్రమంగా విడిపించిన సొమ్మును అతని ద్వారానే రికవరీ చేసి పోస్టాఫీసుకు జమ చేసారు. ఈ వ్యవహారంపై కొనసాగుతున్న విచారణలో భాగంగా వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ హన్మంతు సోమవారం పొనుగోడు, టేకులతండా గ్రామాలను సందర్శించి వారితో మాట్లాడారు. జరిగిన సంఘటనపై వారి నుండి వాంగ్మూలాలు సేకరించారు. సదరు వివరాలను నర్సంపేట సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సుచిందర్ విలేకరులకు తెలిపారు. పొనుగోడు శివారు టేకులతండాకు చెందిన 30 మంది ఉపాధికూలీల కూలీ డబ్బులను వారి ఖాతాల నుండి పొనుగోడు బిపిఎం చాకచక్యంగా విడిపించుకున్న వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసిన విషయం తెలిసిందే. వాస్తవానికి గత నెల 24న ఉపాధి కూలీలతో విత్‌డ్రావల్ ఓచర్లపై సంతకాలు తీసుకొన్న బిపిఎం అందుకు సంబంధించిన మొత్తాన్ని కూలీలకు చెల్లించకుండా కాలయాపన చేసాడు. పది రోజులు గడిచినా తమ డబ్బులు తమకు ఇవ్వడంలేదని అనుమానించిన కూలీలు గూడూరు సబ్‌పోస్టాఫీసుకు వెళ్లి ఫిర్యాదు చేసారు. కాగా సదరు మొత్తం అదేరోజు విడిపించినట్లు రికార్డులు చూపిస్తున్నట్లు గుర్తించిన క్రమంలో తమకు జరిగిన అన్యాయంపై ఉపాధి కూలీలు పోస్టల్ అధికారులకు, పోలీసులకు, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేసారు. కాగా కూలీల డబ్బులు స్వాహా చేసిన బిపిఎం విధులకు రాకుండా తప్పించుకుతిరుగుతుండడంతో ఈనెల 8న పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సుచిందర్ విచారణ జరిపి గ్రామస్తుల సమక్షంలో పోస్టాఫీసు తాళాలు తీయించి మరో ఉద్యోగికి బాధ్యతలు అప్పగించి వెళ్లిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై విచారణను మరింత ముందుకు కొనసాగిస్తున్న క్రమంలో సోమవారం అధికారుల ముందు ప్రత్యక్షమైన బిపిఎం శరత్‌బాబు నుండి అతను స్వాహా చేసిన మొత్తాన్ని రికవరీ చేసారు. ఈ సందర్భంగా ఐపిఓ సుచిందర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు అనధికారికంగా విధులకు గైర్హాజరైన బిపిఎం శరత్‌బాబును ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఆ విధంగా అతని నుండి రూ.93,931లు రికవరీ చేసి పోస్టాఫీసుకు జమ చేసినట్లు తెలిపారు. కాగా ఈ మొత్తాన్ని ఉపాధి కూలీలకు త్వరలో అందించే దిశగా చర్యలు చేపడతామని పోస్టల్ సూపరిండెంట్ హన్మంతు బాధితులకు హామీ ఇచ్చారని ఐపిఓ తెలిపారు.

# జంగాలపల్లిలో పాణిభవాని పండుగ

*గంగారం, జూన్ 10, ప్రభాతవార్త*



మండలంలోని జంగాలపల్లి గ్రామంలో పాణి భవాని ముత్యాలమ్మ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. రెండేళ్లకొకసారి గ్రామంలో ఈ వేడుకను జరుపుకుంటారు. పండుగ సందర్భంగా సోమవారం ఉదయం నుండి గ్రామంలోని ఇంటింటా సందడి నెలకొంది. నివాసగృహాలను అలంకరించుకొని పూజలకు ఏర్పాట్లు చేసుకోగా ఈ వేడుకకు వచ్చిన బంధువులతో ప్రతి ఇల్లు కోలాహలంగా మారింది. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలను సోమవారం ప్రారంభించగా తొలిరోజు నైవేద్యం పెట్టి ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కూడా అమ్మవారికి యాటపోతులను బలిచ్చి వేడుక జరుపుకుంటారు. తొలిరోజు వేడుకలో గ్రామ పెద్దలు బానోతు రవి, భూక్య తావుర్య, బోడ శంకర్, లాలు, బాలకృష్ణ, శివరాం, సుమన్, బాలు, భోజ్యా, హర్ష, రవి, శ్రీను పాల్గొన్నారు.

# ఉదారతను చాటిన స్నేహబృందం

## సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి వాళ్ల అమ్మకి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే... యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీ బొమ్మ పరిధికి చెందిన మెరుగు బాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 2001-2002 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రులంతా కలిసి మృతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.35,800 సేకరించారు. ఆ సేకరించిన మొత్తాన్ని సోమవారం స్నేహితుని వాళ్ల అమ్మకు అందజేశారు. ఇందులో బాల్య మిత్రులు భోగ రమేష్, బూడిద బలరాం గౌడ్, ములుగు నరసింహ, గుండు నరసింహ, గుండ్ల నరేష్, బొడ్డు రాము, ఆకుల చంద్రమౌళి, బొజ్జ సాంబేషన, సుధగాని శేఖర్, గడ్డమీది నవీన్, మాటూరు శ్రీనివాస్ స్వామి, బోదాస్ నరసింహ, ఆకుల అనిల్, మానవతా దృక్పథంతో మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు. ముందు తరం వారికి మీ స్నేహబంధం ఆర్థిక సహాయం స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు అన్నారు. అదేవిధంగా బాలు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ కాలనీలోని మురికి నీటి కాల్వకు శాశ్వత పరిష్కారం చూపాలి

**-సిపిఎం పార్టీ కాటారం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

*కాటారం, జూన్ 10, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలోకి స్థానిక అంబేద్కర్ కూడలికి చేరువలో ఉన్న ఎస్సీ కాలనీలోని మురికినీటి కాలువను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీకాంత్ సోమవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం శ్రీకాంతన మాట్లాడుతూ...ఎస్సీ కాలనీలో ఉండే మురికి నీటి సరఫరా కోసం ఏర్పాటుచేసిన డ్రైనేజీ కాలువలో నీటి సరఫరా లేక చెత్తాచెదారం పేరుకుపోయి మురికి నీరంతా నిలవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆ మురికి నీరు పేరుకుపోవడం వలన దోమలు, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులను కలిగించే ఇతరత్రా కీటకాలు తయారై ప్రజలను అనారోగ్య బారిన పడేస్తున్నాయని,



అక్కడ నివసించే అణగారిన వర్గాలకు, ఆ ప్రజల పిల్లలకు , ఆ పిల్లల భవిష్యత్తుకు ప్రమాదం ఉన్నదని దానివలన అక్కడ ఉండే చిన్న చిన్న కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడేటువంటి ప్రమాదరం ఉందని, ఎప్పుడైనా గ్రామపంచాయితీ సిబ్బంది తాత్కాలికంగా చెత్తని తొలగిస్తే తప్ప ప్రజలకు కనీసం తాత్కాలిక ఉపశమనం కూడా లేకుండా పోతుందని ఆ కాలువ ను ఆనుకొని దాదాపు ఆ చుట్టు ప్రాంతంలో 200 కుటుంబాలకు పైగా నివసిస్తున్నారని, కొంతమంది రక్షణ చర్యలు పాటించిన ఎక్కువ మొత్తంలో ప్రజల ప్రాణాలకి ప్రజల ఆరోగ్యానికి నష్టం చేకూర్చే విధంగా ఆ కాలువ పరిస్థితి ఉందని తక్షణమే తహసీల్దార్ లేదా ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఆ కాలువు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకొని అక్కడి అణగారిన సామాజిక వర్గాల ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన కోరారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు బొడ్డు కిషోర్, నాయకులు మంతెన సుధాకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## మహారాష్ట్ర పూణేలో జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్న కాటారం యువకుడు

*కాటారం, జూన్ 10, ప్రభాతవార్త*



మహారాష్ట్ర పూణేలో బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించిన 4వ వెస్టర్న్ ఇండియా కాన్ఫరెన్స్ (4వ పశ్చిమ భారతదేశ కాన్ఫరెన్స్) కార్యక్రమంలో కాటారం గ్రామ నివాసి, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు కొట్టే సతీష్ జాతీయ సేవా రత్న అవార్డును సోమవారం అందుకున్నారు. విదేశాలలో ఉన్నత విద్య, స్వదేశంలో గ్రామీణ అభివృద్ధిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సొంత ఊర్లో స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కొట్టే సతీష్ కి జాతీయ సేవా రత్న అవార్డు ఇవ్వడ జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాటమ్మ తేటే ప్రాణం నాకు చదువులమ్మ ఫెమ్ సింగర్ రాంబాబు చేతుల మీదుగా సతీష్ అవార్డు అందుకోవడ జరిగింది. ఈ అవార్డు అందుకున్న తర్వాత తనమీద ఇంకా బాధ్యత పెరిగిందని కొట్టే సతీష్ తెలియజేశారు.

## 14న మండల సర్వసభ్య సమావేశం

*కాటారం, జూన్ 10, ప్రభాతవార్త*

ఈ నెల 14 శుక్రవారం కాటారం మండల సర్వసభ్య సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఉదయం 10:30 నిమిషాలకు నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు సోమవారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. కావున సంబంధిత ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, జూన్ 10, ప్రభాతవార్త*



ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం మూలంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందన్నారు. నాయకులు నాగెల్లి కొమురయ్య, ఎల్లబోయిన రాజు, బత్తిని కుమారస్వామి, పేరబోయిన ఐలోని, మేరుగు సుధాకర్, మహ్మద్ సలీమ్ పాషా, గాదెం సారంగం పాల్గొన్నారు.

## శివాని పబ్లిక్ స్కూల్‌లో టీచర్స్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు

*నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త*



శివాని పబ్లిక్ స్కూల్(గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్) మహేశ్వరంలో తేదీ 08-06-2024 నుండి 10-06-2024వరకు టీచర్స్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ట్రైనర్ సిరికొండ అనిల్ కుమార్‌చే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను 21వ శతాబ్దపు బోధన అవసరాలకు తగినట్లుగా సంసిద్ధులను చేయడానికి ఉపయోగపడే బోధన మరియు బోధనేతర నైపుణ్యాలను గురించి విద్యార్థుల్లో ఎమోషనల్ లెర్నింగ్,సోషల్ లెర్నింగ్ మరియు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి అవగాహన పెంపొందించే కృత్యాలలో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో(ఐక్యూ)తో పాటు ఈక్యూ, ఎస్‌క్యూలను కూడా పెంపొందించుటకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.పాఠశాల డైరెక్టర్ గిరిగాని రాహుల్ వర్మ మాట్లాడుతూ నేటి ఒత్తిడితో కూడుకున్న ప్రపంచంలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పెంపొందించుకొనుటకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. డైరెక్టర్స్ శ్రీరాం కిరణ్, రామకృష్ణ, దేవేందర్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ సురేందర్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సప్లమెంటరీ పరీక్షలు

*భూపాలపల్లి, జూన్10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో సోమవారం పదవ తరగతి సప్లమెంటరీ జీవశాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 117 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 67 మంది కాగా 53 మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించగా మున్సిపల్ శాఖ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయించగా, వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యేందుకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించటం కోసం గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషినల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## వైస్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

*భూపాలపల్లి, జూన్10, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి సోమవారం తన చాంబర్‌లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంకు మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, పలువురు కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.

## ఎన్ఎస్ఆర్ తో నాకు ఎలాంటి విభేదాలు లేవు

**-మాజీ ఉప సర్పంచ్ గోల్లేనా సాంబయ్య**

*రేగొండ, జూన్ 10, ప్రభాతవార్త*



ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు తో నాకు ఎలాంటి విబేధాలు లేవు అని కొడవటంచ మాజీ ఉప సర్పంచ్ గొల్లేనా సాంబయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత పది రోజుల క్రితం నాయినేని సంపత్ రావు భూకబ్జా చేశాడని, తన భూమిని అక్రమించుకున్నాడని చేసిన ఆరోపణలు వెనకకు తీసుకుంటున్నానని అన్నారు. ఎన్ఎస్ఆర్ కు గ్రామంలో ఉన్న ప్రధాన రహదారిపై ప్రక్కన మామిడి తోట భూమి నీ ఇద్దరు వ్యక్తుల దగ్గర నేను కొంత భూమిని కొనుగోలు చేశానని, ఎన్ఎస్ఆర్ మిగతా భూమిని కొనుగోలు చేశారని తెలిపారు. ఈ విషయంలో ఇద్దరం కలిసి మాట్లాడుకొని ఒక ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇప్పటినుండి తనతో ఎలాంటి విభేదాలు లేవని ఆయన పేర్కొన్నారు. ఎన్ఎస్ఆర్ పై నేను చేసిన అసత్య ఆరోపణలన్నీ అవాస్తమని అన్నారు.

## సిఎన్‌జి గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్ఐ మచ్చ సాంభమూర్తి**

**-సునీత ఫిల్లింగ్ స్టేషన్ లో సిఎన్‌జి సేవలు ప్రారంభం**

*గణపురం, జూన్ 10, ప్రభాతవార్త*



సిఎన్‌జి గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్‌లో వాహనాల గ్యాస్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోమవారం నుండి అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్‌జి గ్యాస్ సేవలు ప్రారంభమయ్యాయని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి వచ్చాయని గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పార్కింగ్‌తో ఇబ్బందులు

**-పార్కింగ్ విషయంలో**

**వాహనదారులకు అవగాహన కల్పించాలి**

పరకాల-ప్రభాతవార్త:



పరకాల పట్టణంలోని రోడ్ల పై వాహనాలను పార్క్ చేసే విధానము నడిపే విధానము తదితర అంశాలపైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు. ముఖ్యంగా రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలను పార్క్ చేయడం వల్ల విపరీతమైై ట్రాఫిక్ సమస్యలు ఏర్పడడం మరోవైపు వెల్లంపల్లి రోడ్డులో నిరంతరంగా ప్రమాదాలు జరగడం చూస్తుంటే వాహనచోదకులకు అవగాహన లేకపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఈ పరిస్థితులను నివారణ చేసేందుకు స్థానిక పోలీసులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. వెల్లంపల్లి రోడ్డు, జయా థియేటర్ రోడ్డు, హుజురాబాద్ రోడ్డుకు రెండు వైపులా వరుసగా తమ వ్యక్తిగత వాహనాలను పార్కు చేస్తున్నారని దీంతో ఎంతో పెద్ద రోడ్డు అనుకున్న రోడ్డు చిన్నగా మారిపోతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రధాన రోడ్డులలో వచ్చేవారు వస్తున్నారు పోయేవారు పోతున్నారు ఇష్టం ఉన్నట్లు వాహనాలను పార్క్ చేస్తున్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలలో వాహనాలైతే మరీ దారుణంగా రోడ్డుపైననే పార్కు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను కనబడుతూ ఉన్న పోలీసులు చాలన్లను వేయడం మినహా మరే నిర్ణయం తీసుకోకపోవడం ఇబ్బందికరమైన పరిస్థితులకు కారణంగా కనబడుతుంది. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ ప్రత్యేక కోణంలో పరిశీలించి వాహనదారులకు అవగాహన కల్పించి పట్టణ పరిధిలో వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలని పలువురు కోరుతున్న పరిస్థితి నెలకొంది. వాహనదారులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**-ఎంసిపిఐ(యు) హన్మకొండ**

**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున**

ప్రభాతవార్త-బాలసముద్రం:

ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హన్మకొండ నాయాబ్ తహసీల్దార్ రంజిత్‌కి హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌళిక సమస్యలు ఆరోగ్యం, గృహవసతి, నివాస స్థలాలు, పౌష్టిక ఆహారము, నిత్యవసర ధరలు, విద్య, నిరుద్యోగం లాంటి సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. మీరు ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారన్నారు. మీరు చేసిన వాగ్దానాలను అమలు చేస్తారని తెలంగాణ ప్రజల నమ్మకంతో విశ్వాసంతో ఉన్నారని అన్నారు. మీ ప్రభుత్వం అభివృద్ధిపై చేసిన వాగ్దానాలను అమలు చేసేందుకు చేస్తున్న కృషి ఈ పరిస్థితులలో ఏ మాత్రం సరిపోదన్నారు. మీరు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఇప్పుడు రాజకీయ పరిస్థితులలో చాలా అత్యవసరం అన్నారు. వృద్ధులకు 4వేల రూపాయల వికలాంగులకు, రూ.6వేల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రతి మహిళలకు 2500 మంజూరు చేయాలని, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే నేరుగా లబ్ధిదారులకు అందించాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, కౌలు రైతులకు రైతుబంధు, కౌలు రైతులకు చేసిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో చేసిన వాగ్దానం సంవత్సరానికి 12వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలలో కార్పొరేషన్ స్థాయి విద్య అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సామాన్య విద్యార్థులకు అందుబాటులో లేని ప్రైవేటు విద్య వ్యవస్థను రద్దు చేయాలన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు కల్పన కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరాఱ. పోడు వ్యవసాయాన్ని రక్షించేందుకు తక్షణమే పోడు వ్యవసాయదారులకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఫారెస్ట్ రవిన్యూ అధికారుల దాడుల నుండి పోడు రైతులకు రక్షించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ క్యాలెండర్ తక్షణమే ప్రకటించాలని ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలని ఉద్యోగ ఉపాధి కల్పన చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు మొగిళి శ్రీనివాస్‌రావు, పార్టీ సభ్యులు మట్టెడ మొగిళి, ఉమమహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## పరకాల సెగ్మెంట్‌లో నర్సంపేట మార్క్ కనిపించేనా?

**-ఆర్నెల్లు అయినా అభివృద్ధి ఊసే లేదు!**

**-రెండు దశాబ్దాలుగా తిష్టవేసిన సమస్యలు**

పరకాల-ప్రభాతవార్త:



పరకాల సెగ్మెంట్ పరిధిలో అనేక సమస్యలు రెండు దశాబ్దాల కాలంగా పేరుకు పోయాయి. రెండు పర్యాయాల బిఆర్ఎస్ పాలన నుంచి విముక్తి పొందిన పరకాల ప్రాంతం అభివృద్ధి పనులపై ఆశలు పెట్టుకుంది. ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో నర్సంపేట నుంచి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డిని పరకాలలో భారీ మెజార్టీతో ప్రజలు ఎన్నుకోవడం గమనార్హం. గతంలో ఆయన నర్సంపేట ప్రాంతం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అక్కడ చేసిన అభివృద్ధిని గుర్తించిన పరకాల ప్రజలు ఆయనకు పట్టం కట్టారు. అయితే ఎమ్మెల్యేగా ఆయన పరకాల సెగ్మెంట్ ప్రజలకు కావలసిన అభివృద్ధి పనుల గురించి మాట్లాడకపోవడం గమనార్హం. ఆయన హయాంలో పరకాల ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది అన్న ఆశతో ప్రజలు నిరీక్షిస్తున్నారు. ఇన్నాళ్ళు అభివృద్ధి పనుల గురించి మాట్లాడడానికి వీల్లేకుండా ఎన్నికల కోడ్ ఆటంకంగా పరిణమించింది. ఎట్టకేలకు కోడ్ ముగిసింది. వచ్చేది వర్షాకాలం ప్రధానంగా ఇక్కడ లోతట్టు ప్రాంతాల పరిస్థితి అధ్వానం. శిథిలమైన డ్రైనేజీలతో పరకాల పురపాలకంలోని పలు వీధుల్లో వరదనీరు ఇళ్లలోకి చేరుకుంటుంది. వారద ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాలలో తగిన చర్యలు ముందస్తుగా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు. ప్రధానంగా దామెర చెరువు నాళాలు అక్రమణాలతోనే లోతట్టు ప్రాంత ప్రజల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆరోపణలు కోకోల్లలు, కాగా పరకాల నియోజకవర్గంపై ఆనాటి నర్సంపేట అభివృద్ధి మార్కులు సాక్షాత్కరింప చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మృతుల బంధువుల ఆందోళన

భూపాలపల్లి రూరల్, జూన్ 10, ప్రభాతవార్త



భూపాలపల్లి జాతీయ ప్రధాన రహదారిపై ఆదివారం కమలాపూర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల బంధువులు తమకు న్యాయం చేయాలని సోమవారం రాత్రి మృత కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే ఆదివారం రాత్రి కమలాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందినారు. వారి కుటుంబ సభ్యులు చనిపోయిన కుటుంబాలకు నిందితుడు న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని సముదాయించి ఉన్నతాధికారులతో మాట్లాడించారు.




## రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రభుత్వ భవనంలోకి మార్చాలి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రిజిస్ట్రేషన్ ఆఫీసును ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని బీజేపీ నాయకులు ఎంపీడీవో వీరేశంకు వినతిపత్రం అందజేశారు. సోమవారం మండల బీజేపీ అధ్యక్షులు పృధ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ భవనంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనంలోకి మార్చాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో దొంగల వేణు, బైరి సదానందం, బొజ్జ పూరి, పృధ్వి, గుండెల్లి సదానందం, అలుగు భాస్కర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో మందు బాబుల హంగామా

పరకాల-ప్రభాతవార్త:

పరకాల పట్టణంలోని మద్యం షాపుల ముందర చాలా వరకు వ్యవసాయ భూములు ఉన్నాయి. వర్షాకాలం మొదలవుతున్న సందర్భంగా రైతులు తమ వ్యవసాయ భూములను పంటలు వేయడానికి సిద్ధం చేస్తున్నారు. కానీ మందు బాబులు అక్కడే ఉన్న మందు షాపులలో మందును కొనుగోలు చేసి పంట పొలాల్లో విచ్చలవిడిగా తాగుతూ తాగిన తర్వాత కాలి సీసాలను పంట పొలాలలో పడేయడం లేదా వాటిని పగలగొట్టి పంట పొలాల్లో పడేసి వెళ్తున్నారు. దీనివలన పంట పొలాలలో రైతులు దదును చేసే సమయంలో కానీ మూగజీవాలతో వ్యవసాయ పనులు చేసే సమయంలో అలాగే పంట పొలాలలో పని చేయడానికి వచ్చే రైతు కూలీలకు, మూగజీవాలకు, పగిలిన సీసాలు పాదాలకు తగిలి రక్తాలు కారుతున్నాయి. ఈ కారణంగా రైతులు బాధపడుతూ పంట పొలాలలో తాగిన సీసాలను పగలగొట్టడం సరికాదని సంబంధిత అధికారులు పట్టించుకొని వారిపై తగు చర్యలు తీసుకోవాలని రైతులు వాపోతున్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

పర్వతగిరి, జూన్ 10, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ తండ్రి మృతిచెందగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రబోయిన సాంబయ్య, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కార్యదర్శి కత్తుల శ్రీనివాస్, పర్వతగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నీరటి ప్రశాంత్, మండల నాయకుల అశోక్ పాల్గొన్నారు.



# కష్టాల కడలిలో మేడారం జాతర కాంట్రాక్టర్లు

**మేడారం జాతర పనుల బిల్లుల పాతర**
**4 నెలలుగా బిల్లులకు నోచుకోని కాంట్రాక్టర్లు**
**ఆర్థికంగా చితికి పోతున్న జాతర కాంట్రాక్టర్లు**
**రూ. 100 కోట్లతో పనులు పూర్తి చేసిన తీరు**
**యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు**
**కోట్లాది రూపాయలు బ్లాక్ కావడంతో దిక్కుతోచని వైనం**
**లక్షలాది రూపాయలు వడ్డీలు పెరిగిపోతున్న దుస్థితి**

*ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :*

తల్లులకు సేవ చేస్తే అంతా మంచి జరుగుతుందని భావించి టెండరులో పనులు దొరికితే అదృష్టంగా భావించి పనులు సకాలంలో పూర్తి చేసిన మేడారం జాతర కాంట్రాక్టర్లు ఆర్థికంగా ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిల పర్యవేక్షణలో మేడారం జాతర సక్సెస్‌ఫుల్‌గా జరిగింది. అయితే మేడారం జాతరను కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించాలనే లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన జాతర పనులు సకాలంలో



పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు నాలుగు నెలలుగా బిల్లుల చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మారడం ఓ కారణమైతే, ఖజానాలో నిధులు లేకపోవడం మరో కారణంగా తెలుస్తుంది. అయితే ఎన్నికల కోడ్ రావడం కూడా ఒక కారణంగా కావచ్చునని పలువురు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు, ఎంపీ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తి అయి కోడ్‌ను ఎత్తి వేశారు. ప్రస్తుతమన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతర కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరిగేనా అనే అనుమానం పలువురు వ్యక్తం చేస్తున్నారు. గిరిజన కుంభమేళగా పేరుగాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 2024వ సంవత్సరానికి గాను మొదట రూ. 75 కోట్లు మంజూరు కాగా, కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి మరో 25 కోట్ల రూపాయలు మంజూరు చేయించింది. జాతర మొత్తానికి రూ. 100 కోట్లతో వివిధ శాఖల పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. బిల్లుల చెల్లింపులో జాప్యం గతంలో ఏ జాతరలో ఇలాంటి పరిస్థితి లేదని పలువురు పేర్కొన్నారు. ఈ జాతరలో మొత్తం 21 శాఖలకు కలిపి వంద కోట్ల రూపాయలతో జాతర కు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఈ మేడారం జాతరలో కాంట్రాక్టర్లు 15 శాతం నుండి 30 శాతం వరకు లెస్ పై పనులు దక్కించుకున్నారు. ఈ సంవత్సరం మేడారం జాతర (2024) బిల్లుల చెల్లింపులో జరిగినంతా జాప్యం గతంలో ఏ సంవత్సరం జరుగలేదని కాంట్రాక్టర్లు ఆవేదన చెందుతున్నారు. జాతరలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులకు కనీస చెల్లింపులకు నోచుకోక పోవడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక కాంట్రాక్టర్లు ఆవేదన చెందుతున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద



మేడారం జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగుతుంది. జాతర సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీష్‌ఘడ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి వచ్చే సుమారు కోటిన్నర మంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చి తల్లులను దర్శించుకుంటున్నారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు గాను 21 ప్రభుత్వ శాఖలు పనులు చేయాల్సి ఉంటుంది. ఇందుకు ప్రతి శాఖకు పనులు ఎస్టిమేషన్ ను బట్టి నిధులు కేటాయింపు జరుగుతుండటంతో టెండర్ల ప్రక్రియ ద్వారా పనులు చేపడతారు. ఈ సంవత్సరం జాతరకు ఆర్ అండ్ బి శాఖకు రూ. 2 కోట్ల 80 లక్షలు, వాటర్ వర్క్స్ మరియు సానిటేషన్ కు రూ. 14 కోట్ల 74 లక్షల 90 వేలు, దేవాదాయ శాఖ రూ. 1 కోటి 50 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు రూ. 4 కోట్ల 35 లక్షలు, మైనర్ ఇరిగేషన్ శాఖకు రూ. 6 కోట్ల 11 లక్షల 70 వేలు, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు రూ. 100 కోట్లు, ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ శాఖ రూ. 8 కోట్ల 28 లక్షల 85 వేలు, ఎన్‌పిడిసిఎల్ కు రూ. 3 కోట్ల 96 లక్షల 92 వేలు, టిఎస్‌ఆర్టీసీకి రూ. 2 కోట్ల 25 లక్షలు, ఎక్సైజ్ శాఖకు రూ. 20 లక్షలు, ఐ అండ్ పీఆర్‌కు రూ. 50 లక్షలు, ఎనిమల్ హజ్‌బెండరీకి రూ. 30 లక్షలు, టూరిజమ్‌కు రూ. 50 లక్షలు, పోలీస్ శాఖకు రూ. 10 కోట్ల 50 లక్షలు, రెవెన్యూ శాఖకు రూ. 5 కోట్ల 25 లక్షలు, డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్ సానిటేషన్ రూ. 7 కోట్లు 84 లక్షల 97 వేలు, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు రూ. 24 లక్షల 66 వేలు, ఫైర్ శాఖకు రూ. 20 లక్షలు, ఐసిడిఎస్ కు రూ. 23 లక్షలు, ట్రైబల్ డెవలప్ మెంట్ (పీఓ ఐటిడిఏ) రూ. 4 కోట్లతో పనులు చేపట్టారు.

**వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నాం...**
**మేడారం జాతర కాంట్రాక్టర్ల ఆవేదన...**

మేడారం జాతర పనులు చేపట్టిన తాము బిల్లులు రాక తీవ్ర జాప్యం జరుగుతుండటంతో డబ్బులు మిత్తీలకు తీసుకు వచ్చిన వారికి చెల్లించే వడ్డీలతో సతమతమవుతున్నామని కాంట్రాక్టర్లు ఆవేదన చెందుతున్నారు. గతంలో జరిగినా జాతరల్లో చేపట్టిన మేడారం జాతర పనులు పూర్తి కాగానే మార్చి నెలలో బిల్లుల చెల్లింపులు జరిగేవి. డిసెంబర్ నెలలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పాటు జరిగాక జాతర పనులను టెండర్‌ల ప్రక్రియలు జరిగాయి. టెండర్ల ప్రక్రియ పూర్తవుడే తడవుగా అధికారులు కాంట్రాక్టర్ల వెంటపడి పనులు ప్రారంభించారు. ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు నాలుగు రోజుల పాటు జాతర జరిగింది. జాతరకు వారం రోజుల ముందు వరకు పనులు పూర్తి చేయాలని అగ్రిమెంట్‌లు చేసుకున్న కాంట్రాక్టర్లు సంబంధిత శాఖల అధికారులు చొరవతో కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేశారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో జరిగిన పనులు సంబంధిత శాఖల అధికారులతో నిత్యం సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి కాంట్రాక్టర్లు జాతరకు సకాలంలోనే పనులు పూర్తి చేశారు. మంత్రి సీతక్క ప్రోత్సాహంతో జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు జాతరను విజయవంతంగా జరిపారు. కాని కాంట్రాక్టర్లకు మాత్రం నాలుగు నెలలుగా చేసిన పనులకు బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. కాగా ఇప్పటి వరకు సుమారు ఒక ముగ్గురు కాంట్రాక్టర్లకే అన్నీ కలిపి సుమారు రూ. 60 లక్షలు చెల్లింపులు జరిగినట్లు సమాచారం.




## విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ

**విద్యార్థులను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి**
**పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు బడిబాట**
**వెంకటాపూర్ ఎంఈఓ సామల శ్రీనివాస్**

*వెంకటాపూర్, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో హైస్కూల్, ప్రైమరీ స్కూల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ స్కూల్ యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను సోమవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ముమ్మరంగా చేయాలని, ఉపాధ్యాయులంతా పాల్గొని, విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, సిఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాగిజావ అందజేయడంతో పాటు అర్హులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు ఉత్తమ బోధన చేస్తారని ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రభుత్వం నిధులు కేటాయించి పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కల్పిస్తున్నామని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు టి. రాధిక, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సీనియర్ ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, సాంబ య్య, మహేష్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సోమిడి కరుణాకర్, సిఆర్‌పి కుమార్ పాడియా, ఐఈఆర్పీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రామంజాపూర్‌లో బడిబాట కార్యక్రమం

**ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న టీచర్లు**
**ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు, భోజనం**
**పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లూరి విష్ణు**

*వెంకటాపూర్, జూన్ 10, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామంజాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వడ్లూరి విష్ణు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా ఉపాధ్యాయులు మిట్టపల్లి జయలక్ష్మీ, పెసరు రజనీలు ఇంటింటా బడిబాట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విష్ణు మాట్లాడుతూ విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి విద్యార్థులకు ఉత్తమమైన బోధన జరుపుతున్నామని ఆయన అన్నారు. ఉచితంగా యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, సిఎం బ్రేక్ ఫాస్ట్ అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు మానసికారోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం పెంపొందించడం, అర్హులైన ఉపాధ్యాయులచే ఉత్తమ బోధన చేసి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.



## కేజీవీబీకి పాఠ్య పుస్తకాలు పంపిణీ


*ములుగు, ప్రభాతవార్త :*

ములుగు విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ కేజీబీవీ పాఠశాలకు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్‌ను సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది మరియు సీఆర్పీలు, ఐఆర్పీలు తదితరులు పాల్గొడం జరిగింది.



## టెస్కాబ్ చైర్మన్ మార్నేనిని కలిసిన నాయకులు

*ఐనవోలు ప్రభాతవార్త*



ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ సోమవారం తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఒంట ిమామిడిపల్లి మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్‌తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు గిర్క రాజు, గోనె కుమార్, తిరుపతిరెడ్డి, పెండ్లి మల్లారెడ్డి, ఐనవోలు మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఆయనను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## టియుడబ్ల్యూజే అధ్యక్షులు యంబ నరసింహులు

భువనగిరి ప్రభాతవార్త:

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టియుడబ్ల్యూజె(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం అన్నారు. సోమవారం భువనగిరిలో జరిగిన టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగిసినందున ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. గతంలో పట్టాలు ఇచ్చిన జర్నలిస్టులందరికీ వెంటనే ఇండ్ల కేటాయించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులలో రాయితీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఈనెల 19, 20వ తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న టీయూడబ్ల్యూజే మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెలిమినేటి జహంగీర్, పాశం నవీన్, ఆరే కుమార్, బాలకృష్ణ, శశిధర్ రెడ్డి, సైమన్, బైరి విశ్వనాథం, ఎం.మల్లేశం, ఎండి.జమాలుద్దీన్, సతీష్, సురేష్, పి.నరసింహచారి, ఎండి.అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ జీతాలు ఇప్పించాలని ఎంపీడీవోకు వినతిపత్రం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి గత పది నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, వెంటనే పెండింగ్ జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో దేవికకు గ్రామ పంచాయతీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఏ కార్యక్రమాలు చేపట్టిన ముందుండి నడిచేది గ్రామపంచాయతీ సిబ్బంది మీదనే భారం పడుతుందని, ప్రతిరోజు 24 గంటలు పని చేస్తేనే త్రాగు నీరు సరఫరా 5తో పాటు వీధి దీపాలు, గ్రామాల పరి శుభ్రంగా ఉంటాయని, వెట్టి చాకిరి చేస్తున్న జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందరో ఎవరికి అర్థం కావడం లేదని, ఎంపీడీవో వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇప్పించాలని సిబ్బంది వేడుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూటికి నూరు శాతం దళితులే ఈ పనులు చేస్తున్నారని, ఎవరికి కూడా మా మీద కనికరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల ఉపాధ్యక్షుడు ఇటికాల పరశురాములు, అనపర్తి గిరిబాబు, అనంతుల ప్రభాకర్, గూడ రాజు, వంగాల యాదయ్య, చింతా వెంకటేష్, సిరిపురం యాదయ్య,, ఎలుకట్టి మల్లయ్య, వంగాల వెంకటమ్మ, కునగల స్వప్న, పందుల ఇందిర తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో కేంద్ర మంత్రులను సన్మానించిన రాష్ట్ర కిసాన్ మోర్చా

### -మోర్చా కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ఢిల్లీలో కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి జి.కిషన్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌లను ఢిల్లీలో సోమవారం రాష్ట్ర కిసాన్ మోర్చా నుండి రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోలి మధుసూదన్ రెడ్డి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, పాపాయ్య గౌడ్ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, నర్సింహారెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి; మైపాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పిట్లల శీను, రాములు, లింగస్వామి పాల్గొన్నారు.

## గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ తరపున సోమవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు సంబంధించి గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కానీ గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల నిమిత్తం దరఖాస్తుదారుల అప్లికేషన్లను ఆన్లైన్ చేయటకు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆన్లైన్ కౌంటర్లను మున్సిపల్ కార్యాలయంలో పాత మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేసి ఆన్లైన్ ద్వారా లబ్ధిదారులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణన కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాడూరు బిక్షపతి, గుండబోయిన సురేష్ యాదవ్, సిరిపంగా సుభాష్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ నారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి: ఏబీవీపీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా విభాగ కన్వీనర్ మణికంఠ గౌడ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కై పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని, ప్రభుత్వ అనుమతి లేని విద్యాసంస్థల వ్యవహార శైలిపై పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాలగు మంచినీరు, ఎలక్ట్రీషియన్, డ్రైనేజీ మరమ్మతులు పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లలో గృహప్రవేశాలు చేసుకొని నివాసం ఉండడానికి వీలు కల్పించాలని లబ్ధిదారులు సోమవారం భువనగిరి తహసిల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు చేగురి సుధాకర్, కొత్త సత్యం, ఒరిగే శంకర్, కాలేరు శివశంకర్, భామిని మంజుల, శ్రీదేవి, రేవతి, తాడియా బద్రి, రచ్చ సాయి భాస్కర, అజర్, రోహిణి, రవి, ఉప్పలంచి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జెడ్పి సర్వసభ్య సమావేశం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నేడు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వపి ాస్తున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ ఎస్.శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మం గడళవారం ఉదయం 10:30 గం టలకు నిర్వహించే సమావేశానికి సభ్యులు, అన్ని శాఖల జిల ్లాస్థాయి అధికారులు శాఖపరమైన పరిధిలోని సమగ్ర నివేదికలతో హాజరు కావాలని సూచించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో భారత ప్రధానిగా నరేంద్రమోడీ 3వ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మల్లాపురం గ్రామ బీజేపీ పార్టీ ఆధ్వరనంయలో సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు కాల్చి, గ్రామంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కర్రె బీరుమల్లయ్య, వేముల మాధవరెడ్డి, అంకం ఉపేందర్, కంకల సిద్ధులు, పల్లెపాటి పెద్ద బాలయ్య, మంగ సోమరాజు, గోపగాని ప్రసాద్ గౌడ్, గుజ్జుల చంద్రశేఖర్ రెడ్డి, గుల్లేని సిద్ధు, కంకల మధు, కర్రె మహేందర్, మంగ మహేందర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు నల్ల బ్యాడ్జీతో నిరసన

ఆలేరు ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి ఆదివారం జరిగిన దాడిని ఖండిస్తూ ఆలేరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాయపురం నరసింహులు ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు జిల్లా కార్యదిర్శ తునికి దశరథ, ఆకుపత్తి ప్రభాకర్, శనిగరం శ్రీనివాస్, గుండు మధుసూదన్, ఇప్పకాయల ప్రభాకర్, కోళ్ల నరేష్, రాయపురం శేఖర్, రాయపురం భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి

**-ఐడిఓసి కార్యాలయాన్ని ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా తీర్చిదిద్దాలి...**
**-అధికారులు, సిబ్బంది ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి...**
**-15 రోజుల్లోగా ఐడిఓసి కార్యాలయం అవతలి వైపు రిక్వెస్ట్ బస్ స్టాఫ్ ఏర్పాటు చేయాలి**



ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

వారం రోజుల్లో ఐడిఓసి కార్యాలయాన్ని ప్లాస్టిక్ రహిత కలెక్టరేట్ గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు మిని కాన్ఫరెన్సు హాలులో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, బయోమెట్రిక్ హాజరు, సిసి కెమేరాలు పనితీరు, ఐడిఓసి కార్యాలయ గార్డెన్ నిర్వహణ, ఉద్యోగుల సంక్షేమం, వాహన పార్కింగ్ ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు, విద్యుత్ ఆదా చర్యలు తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. నీళ్లబాటిళ్లు, ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగించవద్దని ఆయన సూచించారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, మార్పు మన కలెక్టరేట్ నుండి ప్రారంభం కావాలని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు త్రాగడం వల్ల క్యాన్సర్ కారకాలు మన శరీరంలోకి చేరుతున్నాయని,దాని వల్ల ప్రాణాంతక కాన్సర్ వ్యాధి సోకుతుందని, తగ్గించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యాలయ సిబ్బందితో పాటు, కుటుంబ సభ్యులు సైతం స్టీల్, సీసాబాటిళ్లను వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యాలయంలో ఎక్కడా ప్లాస్టిక్ కనిపించొద్దని, తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ప్లాస్టిక్ కనిపిస్తే ఫైన్ వేస్తానని తెలిపారు. ప్లాస్టిక్ మట్టిలో కలవకపోవడం వల్ల భూమి సారాన్ని కోల్పోతు పంటలు సైతం కలుషితమవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ తిని పశువులు మృత్యువాత పడుతున్నట్లు తెలిపారు. మొదిటగా ఐడిఓసి తుదపరి మండలం, గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే చర్యలను చేపట్టాలని సూచించారు. మన దైనందిన జీవన ప్రయాణంలో ఆరోగ్య పరిరక్షణకు మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి రోజు తప్పక వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది తప్పక బయోమెట్రిక్ హాజరు వేయాలని, ఇన్, అవుట్ ఖచ్చితంగా వేయాలని అలా వేయకపోతే వేతనం నిలుపుదల చేస్తామని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు నివేదికలు తనకు ప్రతి రోజు అందజేయాలని ఏఓకు సూచించారు. ఐడిఓసి కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన, డిఆర్డిఏ అధికారులు నిరంతరం కార్యాలయంలో మొక్కలు పెంపకం, లాన్ పరిశీలిస్తూ అందంగా ముస్తాబు చేయాలని సూచిం చారు. ఇక్కడి వాతావరణానికి అనువుగా ఎండలను తట్టుకునే మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్క సంరక్షణ చర్యలు నిరంతరాయంగా ఒక ప్రక్రియగా జరగాలని పేర్కొన్నారు. ఐడిఓసి కార్యాలయాన్ని గర్వ కారణంగా ఆదర్శంగా తయారు చేయాలని తెలిపారు. అధికంగా వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున క్యాంపస్ మొత్తాన్ని పరిశీలించి నివేదిక అందజేయాలని తెలిపారు. మన ఇల్లు ఏవిధంగా ఉంచుకుంటామో అదే విధంగా కార్యాలయాన్ని ఉంచాలని, అపరిశుభ్రత లేకుండా వ్యర్ధాలను డస్ట్ బిన్ లలో వేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది వాహనాలు క్రమపద్ధతిలో పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. శాఖల వారిగా పార్కింగ్ కేటాయింపులు చేయు విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రానున్న రోజుల్లో కనీసం 30 శాతం విద్యుత్ బిల్లు తగ్గించాలని అనవసరంగా దుర్వినియోగం చేయవద్దని సూచించారు. ఐడిఓసి కార్యాలయానికి అవతలి వైపు బస్టాపు నిర్మాణం చేపట్టాలని రానున్న 15 రోజుల్లో పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో భాగంగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. అందుకని ప్రతీ ఒక్కరు, వారి. కుటుంబ సభ్యులు, సిబ్బంది ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, హానికరమైన ఆహారాన్ని తీసుకోవద్దని, మితమైన ఆహారం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. భోజనానికి బదులుగా ప్రకృతి ఇచ్చిన పండ్లు తీసుకోవాలని సూచించారు. వయోబేదం లేకుండా చిన్న వయసులోనే తనువు చాలిస్తున్నారని ఆహారపు నియమాలను తప్పక పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ దందాపై పోలీసుల కొరడా

**50 లారీలపై కేసులు నమోదు చేసిన పోలీసులు**
**ఇసుక లారీలపై పోలీసుల నిఘా ఇలాగే కొనసాగేనా ?**

ములుగు, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో ఇసుక అక్రమ దందాకు పోలీసులు అడ్డుకట్ట వేస్తున్నారు. అందులో భాగంగానే జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ ఎస్సైలు తన పోలీసు సిబ్బందితో ఇసుక లారీలపై నిఘా పెట్టారు. ములుగు జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతమైన ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు, మంగపేట తదితర ప్రాంతాలలో ఇసుక క్వారీలు ఉన్నాయి. గతంలో గిరిజన సొసైటీల ద్వారా క్వారీలు ఏర్పాటు చేసుకోగా జిల్లా కలెక్టర్ అనుమతితో మైనింగ్ శాఖ అధికారులు నిబంధనల మేరకు అనుమతులు ఇచ్చారు. ఇదే తడవుగా మైనింగ్ ఇసుక మాఫియా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. ఏటూరునాగారం గోదావరి పరివాహక ప్రాంతం నుండి ములుగు, హన్మకొండ, జనగామ, భువనగిరి మీదుగా హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు ఇసుక లారీలు తరలి పోతాయి. అయితే నిబంధనల మేరకు ఒక లారీలో దాని కెపాసిటీని బట్టి ఇసుకను తరలించాల్సి ఉంటుంది. అయితే ఇసుక మాఫియా నిబంధనలు అతి క్రమించి లారీలలో ఓవర్ లోడ్‌తో ఇసుకను తరలి స్తుండటంతో రోడ్లు విపరీతంగా ధ్వంస మయ్యాయి. ప్రధాన రహదారిపై ఎడ్ల బండ్ల గాడాలు పడినట్లు లారీ టైర్ల గాడాలు పడి



వచ్చి పోయే వాహన చోధకులు అదుపు తప్పి కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు లారీల ఇసుక రవాణ పై నిఘా పెట్టి చర్యలను తీసు కోవాలని సంబంధిత పోలీసు స్టేషన్ హౌజ్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీనితో స్పందించిన ఏటూరునాగారం పోలీసులు 5 లారీల్లో అదనంగా 30.4 టన్నులు, మంగపేట పోలీసులు 8 లారీలు 69 టన్నుల అదనపు ఇసుక, వెంకటాపురం పోలీసులు 8 లారీలు అదనంగా 51.1 టన్నులు, వాజేడు పోలీసులు 5 ఇసుక లారీలలో 23.04 టన్నుల ఓవర్ లోడ్, పేరూరు పోలీసులు 5 లారీలు 23.04 టన్నులు అదనపు ఇసుక, తాడ్వాయి పోలీసులు 5 లారీలు 27 టన్నుల అదనపు ఇసుక రవాణ, పస్రా పోలీసులు 4 లారీలు 23 టన్నుల అదనపు ఇసుక రవాణ, వెంకటాపూర్ పోలీసులు 5 లారీలు 25 టన్నుల అదనపు భారం, ములుగు పోలీసులు 5 లారీలలో 29 టన్నుల అదనపు ఇసుకను రవాణను తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.

## బ్లాక్‌బెల్ట్ సాధించిన విద్యార్థిని అభినందించిన ఎంఎల్ఏ

భూపాలపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ సాధించిన పి ప్రజ్వలరెడ్డిని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు సోమవారం క్యాంపు కార్యాలయంలో అభినందించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన పోటీలలో కేటిపిపి కాలనీకి చెందిన ప్రజ్వలరెడ్డి బ్లాక్‌బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీను, కరాటే మాస్టర్ కొమ్ముల శ్రీకాంత్, తల్లిదండ్రులు భాస్కర్ అనూష పాల్గొన్నారు.

## ఉపరితల గనిని పరిశీలించిన సింగరేణి జీఎం

భూపాలపల్లి, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిని జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సేన్ సోమవారం పరిశీలించారు. తనిఖీలో భాగంగా క్యాంటీన్‌లో కార్మికులకు అందించే అల్పాహారం, టీ ని పరిశీలన చేసి, నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలను గని సంక్షేమాధికారికి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం డిస్ట్రిబ్యూషన్ షెడ్ వద్ద ఉద్యోగులతో సమావేశం అయ్యారు. గనిలో, క్వార్టర్స్ వద్ద కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను సంక్షేమాధికారి ద్వారా లిఖిల పూర్వకంగా ఇస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కేటికే గ్రూప్ ఆఫ్ ఏజంట్ రాజశేఖర్, ఏరియా రక్షణ అధికారి జివిల్ ప్రసాద్, గని మేనేజర్ వెంకట్రావ్, సేఫ్టీ ఆఫీసర్ పాండే, సంక్షేమాధికారి సాధన్, గుర్తింపు సంఘం నాయకులు గంగసరం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా బక్రీద్‌కు అందేనా?

**-కోడ్‌తో అందని పండుగ బహుమతి**

పరకాల-ప్రభాతవార్త

ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పండుగలలో రంజాన్ తర్వాత బండి బక్రీద్ పండుగ కూడా ముఖ్యమైనది.గత రంజాన్ నెలలో ఈద్ ముబారక్ పేర అందించే తోఫా పంపిణీ చేయకుండా అయింది.అయితే ఆ సమయంలోనే ఎన్నికల కోడ్ ఆంక్షల మేరకు తోఫా పంపిణీ సాధ్యం కాదని ప్రభుత్వం తెలిపింది.అదే సమయంలో ఈద్ తోఫాను బక్రీద్ పండుగ సందర్భంగా అందిస్తామని ప్రకటించడం జరిగింది.బక్రీద్ నెల నెలవంక కనిపించింది. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం ఈనెల 17న బక్రీద్ పండుగ జరుపుకునే సందర్భం రానున్నది.ఈ క్రమంలో ముస్లింలు రంజాన్ తోఫాను బక్రీద్ పండుగ నాటికి పొందే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఈ మేరకు ఎలాంటి చర్యలు తీసుకోనుందనే ఆశతో వారు ఎదురుచూస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కారించాలి

**వర్షాకాలం అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పీఆర్ అధికారులు**
**మరమ్మతులు పనులు సత్వరమే పూర్తిచేయాలి**
**ములుగు జిల్లా పరిపాలనాధికారి ఇలా త్రిపాఠి**

ములుగు, ప్రభాతవార్త :

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవెన్యూ శాఖకు సంబంధించినవి 20, ఉద్యోగులకు సంబంధించినవి 9, పెన్షన్ కు సంబంధించినవి 9, ఇతర శాఖలకు సంబంధించినవి 17 మొత్తం 55 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం మూడు నెలలు జిల్లా అధికారులు, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఆర్ అండ్ బి ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే



మరమ్మతు పనులను ప్రారంభించాలని, వర్షాకాలంలో రెడ్ జోన్ లో ఉండే ప్రాంతాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, ఎస్సీ కార్పోరేషన్ ఈడి తుల రవి, జిల్లా పశువైద్యాధికారి జె. రవి కుమార్, డీఈఈటీజీ ఎన్పీడిసిఎల్ పి. నాగేశ్వర్ రావు, డిఐఓ ఇరిగేషన్ డి. అప్పల నాయుడు, డిఈఓ జి. పాణిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలోని మురికి నీటి కాల్వకు శాశ్వత పరిష్కారం చూపాలి

**-సిపిఎం పార్టీ కాటారం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

*కాటారం, జూన్ 10, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోకి స్థానిక అంబేద్కర్ కూడలికి చేరువలో ఉన్న ఎస్సీ కాలనీలోని మురికినీటి కాలువను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీకాంత్ సోమవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం శ్రీకాంతన మాట్లాడుతూ...ఎస్సీ కాలనీలో ఉండే మురికి నీటి సరఫరా కోసం ఏర్పాటుచేసిన డ్రైనేజీ కాలువలో నీటి సరఫరా లేక చెత్తాచెదారం పేరుకుపోయి మురికి నీరంతా నిలవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆ మురికి నీరు పేరుకపోవడం వలన దోమలు, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులను కలిగించే ఇతరత్రా కీటకాలు తయారై ప్రజలను అనారోగ్య బారిన పడేస్తున్నాయని, అక్కడ నివసించే అణగారిన వర్గాలకు, ఆ ప్రజల పిల్లలకు , ఆ పిల్లల భవిష్యత్తుక ప్రమాదం ఉన్నదని దానివలన అక్కడ ఉండే చిన్న చిన్న కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడేటువంటి ప్రమాదరం ఉందని, ఎప్పుడైనా గ్రామపంచాయితీ సిబ్బంది తాత్కలికంగా చెత్తని తొలగిస్తే తప్ప ప్రజలకు కనీసం తాత్కాలిక ఉపశమనం కూడా లేకుండా పోతుందని ఆ కాలువ ను ఆనుకొని దాదాపు ఆ చుట్టు ప్రాంత్రంలో 200 కుటుంబాలకు పైగా నివసిస్తున్నారని, కొంతమంది రక్షణ చర్యలు పాటించిన ఎక్కువ మొత్తంలో ప్రజల ప్రాణాలకి ప్రజల ఆరోగ్యానికి నష్టం చేకూర్చే విధంగా ఆ కాలువ పరిస్థితి ఉందని తక్షణమే తహసీల్దార్ లేదా ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఆ కాలువు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకొని అక్కడి అణగారిన సామాజిక వర్గాల ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన కోరారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు బొడ్డు కిషోర్, నాయకులు మంతేన సుధాకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

# ఎన్ఎస్ఆర్ తో నాకు ఎలాంటి విభేదాలు లేవు

**-మాజీ ఉప సర్పంచ్ గోల్లేనా సాంబయ్య**

*రేగొండ, జూన్ 10, ప్రభాతవార్త*



ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు తో నాకు ఎలాంటి విబేధాలు లేవు అని కొడవటంచ మాజీ ఉప సర్పంచ్ గొల్లేనా సాంబయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత పది రోజుల క్రితం నాయినేని సంపత్ రావు భూకబ్జా చేశాడని, తన భూమిని అక్రమించుకున్నాడని చేసిన ఆరోపణలు వెనకకు తీసుకుంటున్నానని అన్నారు. ఎన్ఎస్ఆర్ కు గ్రామంలో ఉన్న ప్రధాన రహదారిపై ప్రక్కన మామిడి తోట భూమి నీ ఇద్దరు వ్యక్తుల దగ్గర నేను కొంత భూమిని కొనుగోలు చేశానని, ఎన్ఎస్ఆర్ మిగతా భూమిని కొనుగోలు చేశారని తెలిపారు. ఈ విషయంలో ఇద్దరం కలిసి మాట్లాడుకొని ఒక ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇప్పటినుండి తనతో ఎలాంటి విబేధాలు లేవని ఆయన పేర్కొన్నారు. ఎన్ఎస్ఆర్ పై నేను చేసిన అసత్య ఆరోపణలన్నీ అవాస్తమని అన్నారు.

# మహారాష్ట్ర పూణేలో జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్న కాటారం యువకుడు

*కాటారం, జూన్ 10, ప్రభాతవార్త*



మహారాష్ట్ర పూణేలో బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించిన 4వ వెస్ట్రన్ ఇండియా కాన్ఫరెన్స్ (4వ పశ్చిమ భారతదేశ కాన్ఫరెన్స్) కార్యక్రమంలో కాటారం గ్రామ నివాసి, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు కొట్టే సతీష్ జాతీయ సేవా రత్న అవార్డును సోమవారం అందుకున్నారు. విదేశాలలో ఉన్నత విద్య, స్వదేశంలో గ్రామీణ అభివృద్ధిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సొంత ఊర్లో స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కొట్టే సతీష్ కి జాతీయ సేవా రత్న అవార్డు ఇవ్వడ జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాటమ్మ తేటే ప్రాణం నాకు చదువూలమ్మ ఫెమ్ సింగర్ రాంబాబు చేతుల మీదుగా సతీష్ అవార్డు అందుకోవడ జరిగింది. ఈ అవార్డు అందుకున్న తర్వాత తనమీద ఇంకా బాధ్యత పెరిగిందని కొట్టే సతీష్ తెలియజేశారు.

# 14న మండల సర్వసభ్య సమావేశం

*కాటారం, జూన్ 10, ప్రభాతవార్త*

ఈ నెల 14 శుక్రవారం కాటారం మండల సర్వసభ్య సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఉదయం 10:30 నిమిషాలకు నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు సోమవారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. కావున సంబంధిత జ్రా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, జూన్ 10, ప్రభాతవార్త*



ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజసాహెబ్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం మూలంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందన్నారు. నాయకులు నాగెల్లి కొమురయ్య, ఎల్లబోయిన రాజు, బత్తిని కుమారస్వామి, పేరబోయిన ఐలోని, మేరుగు సుధాకర్, మహ్మద్ సలీమ్ పాషా, గాదెం సారంగం పాల్గొన్నారు.

# శివాని పబ్లిక్ స్కూల్‌లో టీచర్స్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు

*నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త*



శివాని పబ్లిక్ స్కూల్(గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్) మహేశ్వరంలో తేదీ 08-06-2024 నుండి 10-06-2024వరకు టీచర్స్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ట్రైనర్ సిరికొండ అనిల్ కుమార్‌చే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను 21వ శతాబ్దపు బోధన అవసరాలకు తగినట్లుగా సంసిద్ధులను చేయడానికి ఉపయోగపడే బోధన మరియు బోధనేతర నైపుణ్యాలను గురించి విద్యార్థుల్లో ఎమోషనల్ లెర్నింగ్,సోషల్ లెర్నింగ్ మరియు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి అవగాహన పెంపొందించే కృత్యాలలో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో(ఐక్యూ)తో పాటు ఈక్యూ, ఎస్‌క్యూలను కూడా పెంపొందిచుటకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.పాఠశాల డైరెక్టర్ గిరిగాని రాహుల్ వర్మ మాట్లాడుతూ నేటి ఒత్తిడితో కూడుకున్న ప్రపంచంలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పెంపొందిచుకొనుటకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. డైరెక్టర్స్ శ్రీరాం కిరణ్, రామకృష్ణ, దేవేందర్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ సురేందర్ పాల్గొన్నారు.

# పశాంతంగా సప్లమెంటరీ పరీక్షలు

*భూపాలపల్లి, జూన్10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో సోమవారం పదవ తరగతి సంప్లమెంటరీ జీవశాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 117 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 67 మంది కాగా 53 మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించగా మున్సిపల్ శాఖ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయించగా, వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యేందుకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించటం కోసం గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషినల్ కలెక్టర్ వెకంటేశ్వర్లు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# వైస్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

*భూపాలపల్లి, జూన్10, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి సోమవారం తన చాంబర్‌లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంకు మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, పలువురు కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.

# సిఎన్‌జి గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్ఐ మచ్చ సాంభమూర్తి**

**-సునీత పిల్లింగ్ స్టేషన్ లో సిఎన్‌జి సేవలు ప్రారంభం**

*గణపురం, జూన్ 10, ప్రభాతవార్త*



సిఎన్‌జి గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్‌లో వాహనాల గ్యాస్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోమవారం నుండి అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్‌జి గ్యాస్ సేవలు ప్రారంభమయ్యాయని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి వచ్చాయని గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల నుంచి కాపాడాలని సాగురైతుల ఆందోళన

*రఘునాథపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :*



భూకబ్జాదారుల నుంచి తమను కాపాడాలని కోరుతూ సాగురైతులు ఆందోళనకు దిగిన సంఘటన మండలంలోని రామన్నగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. ఈసందర్భంగా సాగురైతులు వాకిటి వెంకటన్న, గున్నాల సోమయ్య, వాకిటి నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని కోడూరు రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 181లోగల 10.30ఎకరాల వ్యవసాయ భూమిని 13కుటుంబాలకు చెందిన మా తాతలు, తండ్రులు సుమారు 70సంవత్సరాల క్రితమే కోడూరు గ్రామానికి చెందిన గడ్డం నర్సింహారెడ్డి వద్ద కొనుగోలు చేశారని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ భూములను మేము సాగుచేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని అన్నారు. ఇటీవల కొందరు భూకబ్జాదారులు ఎలాంటి ఆధారాలు లేకుండా తాము గడ్డం నర్సింహారెడ్డి వారసులమంటూ క్షేత్రస్థాయిలోకి వచ్చి మమ్ములను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి మా కుటుంబాలు 70సంవత్సరాల నుంచి సాగుచేసుకుంటు జీవనోపాధి పొందుతున్న మాకే అట్టి భూములపై హక్కులు కల్పించి భూకబ్జాదారుల నుంచి మమ్ములను కాపాడి ఆదుకోవాలని సాగురైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవంతో కూడిన విద్య

*పాలకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రం వావిలాల గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని, బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వావిలాల ఎంపీపీఎస్ వల్మిడి ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు హరిత, సరిత, తిరుమలదేవి, హరిప్రియ, వావిలాల స్కూల్ నుంచి సోమ మల్లయ్య, కొండయ్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెంచిన పీహెచ్‌డీ ఫీజులను వెంటనే తగ్గించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 10 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీలో పరిపాలన భవనంలో పెంచిన పీహెచ్‌డీ ఫీజులను టైటిల్ చేంజ్ ఫీజులను తగ్గించాలని, ఫెలోషిప్స్ కలిగిన విద్యార్థులకు హనారోరియం క్లాసెస్ కేటాయించాలని సోమవారం రోజున రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డికి పరిశోధక విద్యార్థులు వినతిపత్రం అందించారు. పెంచిన ఫీజులను మూడురోజులలో తగ్గిస్తామని రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు కళ్లెపల్లి ప్రశాంత్, సుమన్, జానకిరాములు, సతీష్, శ్రీకాంత్, హరీష్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు ఎండగట్టినందుకే సస్పెండ్

*నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి చెడ్డపేరు తీసుకురావడం కోసం కొంత మంది చోటా మోటా నాయకులు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ డబ్బుల వసూళ్ల కార్యక్రమం చేపడితే వాటిని తాను ఎండగట్టినందుకే తనపై స్థానిక నాయకులు పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొనడం శోచనీయమని ఆసరవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండెబోయిన సాంబయ్య పేర్కొన్నారు. పార్టీలో కొంత మంది చోటా మోటా లీడర్లు ఇలా వేలకొద్ది రూపాయలను అక్రమంగా వసూలు చేస్తున్నారని దీంతో నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డికి చెడ్డపేరు తీసుకొచ్చే ప్రయత్నం చేయడం బాదాకరమని దానిని వ్యతిరేకించడమే తాను చేసిన తప్పు అని ఆయన పేర్కొన్నారు. ఇలా పార్టీలో ఉండి పార్టీకి, నాయకులకు చెడ్డపేరు తీసుకొచ్చే వ్యక్తులపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి అసలైన కార్యకర్తలు, నాయకులను గుర్తించాలని సాంబయ్య పేర్కొన్నారు.




## అట్లాంటా నగరంలో చేతన్ ఫౌండేషన్ వ్యవస్థాపకునికి అవార్డు

### -పుట్టినగడ్డను మరువకుండా పలువురికి చేయూత

*బయ్యారం,జూన్10,ప్రభాతవార్త*

అమెరికాలోని అట్లాంటా నగరంలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన 18వ ఆటా మహాసభల సందర్భంగా చేతన్ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ల రవికుమార్ ఆట ప్రసిడెంట్ మధు బొమ్మినేని చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. చేతన్ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అమెరికా, భారతదేశంతో పాటు ఏడు దేశాల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం, మహిళల సాధికారిత, పర్యావరణ వివిధ కార్యక్రమాలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందించారు. ఈ సందర్భంగా వెనిగళ్ల రవికుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును చేతన్ ఫౌండేషన్‌లో అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి వాలంటీర్‌కు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

**-పుట్టిన గడ్డని మరువక పలువురికి చేయూత:**

బయ్యారం మండలానికి చెందిన వెనిగళ్ల జగ్గాప్రసాద్‌రావు-సీతామహాలక్ష్మి దంపతుల కుమారుడు వెనిగళ్ల రవికుమార్ మండలంలోని గంధంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యభాస్యం పొంది ఉన్నత విద్యను అభ్యసించి అమెరికాలోని పోర్ట్లాండ్‌లో స్థిరపడి వారి భార్య రేణుక, పలువురి ఎన్ఆర్ఐల సహాయంతో పుట్టిన గడ్డకు తమ చేతనైన సహాయం చేయాలనే సంకల్పంతో భారత్‌లోని పేద విద్యార్థులకు, వికలాంగులకు, వృద్దులకు చేతన్ ఫౌండేషన్ ద్వారా అనేక సహాయ సహకారాలు అందిస్తూ వారికి తోడ్పాటు అందిస్తున్నారు. చేతన్ ఫౌండేషన్ స్థాపించి గత దశాబ్దాల కాలంగా దేశ విదేశాలలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ, ప్రజల మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, జూన్ 10, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని మాత శిశుసంరక్షణ జిల్లా అధికారి డాక్టర్ పద్మశ్రీ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భినీ స్త్రీల పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి ఎంత మంది వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. 102 వాహనంలో గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి రావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గర్భిణీ స్త్రీల నమోదు కార్యక్రమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, సీహెచ్‌వో సలోమి, హెచ్ఇవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, ఫార్మసిస్టు రమణ, యూడిసి రవీందర్, ఏఎన్ఎంలు ప్రేమలత, కోమల, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాల ఎంపిక పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త :*



అగ్నిపత్ పథకం కింద అగ్నివీర్వాయు ఉద్యోగాల ఎంపిక పరీక్షకోసం అవివాహిత పురుషులు, మహిళల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 8వ తేదీ ఉదయం 11గంటల నుంచి 28వ తేదీ రాత్రి 11గంటల వరకు దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ఆన్‌లైన్ పరీక్ష తేదీ అక్టోబరు 18నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన విద్యాబోర్డుల నుంచి గణితం, ఫిజిక్స్, ఇంగ్లీష్‌తో ఇంటర్మీడియట్ (10+2) తత్సమాన పరీక్షలో కనీసం 50శాతం మార్కులు, ఆంగ్లంలో50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. లేదా ఇంజనీరింగ్‌లో (మెకానికల్ /ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ ఆటోమొబైల్/కంప్యూటర్‌సైన్స్/ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) మూడేళ్ల డిప్లమో కోర్సులో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత, డిప్లమో ఇంగ్లీష్‌లో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత లేదా నాన్ ఒకేషనల్ సబ్జెక్టుతో రెండేళ్ల ఒకేషనల్ కోర్సులో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని వివరించారు. రిజిస్ట్రేషన్, పరీక్ష రుసుము రూ.550 ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు " హెచ్‌టీటీపీఎస్://అగ్నిపత్‌వాయు.సీడీఏసి.ఇన్ " వెబ్‌సైట్ ద్వారా సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## నేడే బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీడ్రా..

*జనగామ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త :*

బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశం కొరకు లక్కీడ్రా తీయబడునని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీం క్రిద 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న షెడ్యూల్డ్ కులములకు (ఎస్సీ) చెందిన విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈనెల 11వ తేదీ (మంగళవారం) ఉదయం 10.30గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తీయబడు లక్కీడ్రాకు హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు.

## షిర్డీసాయిబాబను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

*పాలకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దంపతులు షిర్డీ సాయిబాబాను దర్శించుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1నుంచి పీజీ 4వ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 10 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు జూలై 1నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి తెలిపారు. ఈ పరీక్షలు జూలై 1, 3, 5, 8, 10, 12తేదీలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతాయని, మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సౌజన్య తెలిపారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

*నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త*



నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ మరియు డాక్టర్ ఏ.శ్రీనాథ్‌కు సన్మాన సభ ఏర్పాటు చేశారు.కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో 2024-25 మరియు 2025-26 విద్య సంవత్సరాలకు బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యుల జాబితాను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లా రెడ్డి విడుదల చేశారు.ఇందులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ మరియు ఆంగ్ల భాషా విభాగధిపతి డాక్టర్ ఏ.శ్రీనాథ్ సభ్యులు ఉన్నారు.దీనిని పురస్కరించుకొని కళాశాలలో సోమవారం స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఇద్దరికీ సన్మాన సభ ఏర్పాటు చేశారు మరియు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడారు.తమ కళాశాల నుండి ఇద్దరు బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యులుగా ఎంపిక అవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కాకతీయ విశ్వవిద్యాలయం తమకు అందించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డాక్టర్ ఐ.శివనాగ శ్రీను, అకాడమిక్ కో ఆర్డినేటర్ యం.నరేందర్, టి.రమేష్, యల్ సత్యనారాయణ, డాక్టర్ బి.విష్ణు కుమార్, డాక్టర్ జి.ప్రసూన, డాక్టర్ లకన్ సింగ్, యం.సమ్మయ్య, డాక్టర్ యం.శైలజ, డాక్టర్ బి.రమేష్, పి.త్యాగయ్య, డాక్టర్ వి.పూర్ణ చందర్, వీరన్న, రమేష్, డాక్టర్ ఆర్ కుమారస్వామి, ఏఠ యన్ స్వరూప రాణి మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదుపులతో గౌడ కుల కుటుంబాల పురోగతి

*నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త*



నెల నెల పొదుపులు చేసుకోవడం వలన గౌడ కులస్తుల కుటుంబాలు భవిష్యత్తులో పురోగతి పొందుతాయని గౌడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గండి లింగయ్య గౌడ్ అన్నారు.నర్సంపేట డివిజన్ గౌడ సంక్షేమ సహకార పరిమితి సంఘం ద్వితీయ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్‌లో అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్ అధ్యక్షతన జరుగగా ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్ సంఘ నివేదిక సమర్పించారు.సంఘంలో నిధులు రూ.1 కోటి 13లక్షల 61వేల 433 మొత్తంగా కాగా ప్రతి సభ్యుని వాటా రూ.29వేల 80ఉండగా అందులో మొత్తం ఖర్చులు రూ.1లక్షా 65వేల 410లు అయినట్లు ఆర్థిక కార్యదర్శి గండి రాము గౌడ్ ప్రవేశపెట్టగా మహా సభలు హాజరైన సభ్యులు ఆమోదించారు.అనంతరం సంఘ అభివృద్ధి కోసం పలు విధాలుగా చర్చించుకున్నారు.గౌడ వెల్ఫేర్ కమ్యూనిటీ భవన ఏర్పాటు,ప్రతి సభ్యునికి గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించుటకు 2లక్షల వరకు సాధారణ ఋణము మంజూరు లాంటి అంశాలు తీర్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడకుల ఐక్యత కోసం,సంక్షేమం కోసం ఒకరొకొకరు సహకరించుకోవాలని తెలిపారు.ఈ మహా సభలో కార్యవర్గ సభ్యులు బూర అశోక్ గౌడ్, ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, బూర వేణు గౌడ్, రావుల లక్ష్మీనారాయణ గౌడ్, గందం చంద్రమౌళి గౌడ్, కక్కెర్ల అశోకన గౌడ్, గండి నర్సయ్య గౌడ్, కందుకూరి జనార్ధన్ గౌడ్, వల్లాల శ్రీహరి గౌడ్, నవీన్ కుమార్ గౌడ్, చీకటి శోభారణి గౌడ్, దొంతి శ్రీలత గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, గొడిశాల భాస్కర్ గౌడ్, గండి సంతోష్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, కారుపోతుల విజయకుమార్ గౌడ్, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, గుల్లపెల్లి ఉమేందర్ గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్ వేముల సాంబయ్య గౌడ్, వెంకటనారయణ గౌడ్, సారయ్య గౌడ్, సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి గౌడ్, ఉపేందర్ గౌడ్, రవి గౌడ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలి

*దుగ్గొండి, జూన్ 10, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సోమవారం పల్లె దావకణానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ప్రజలు కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృద్విరాజ్, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు తప్పవు

*నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త*



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు తప్పవని ఈ క్రమంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు.సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో స్థానిక నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 7నెలలు గడిచిన ఎన్నికల ముందు ఇచ్చిన ముఖ్యమైన హామీలను అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రస్తుతం ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలను నాటడానికి ప్రయత్నిస్తుండగా ఇప్పటివరకు రైతులకు అవసరమైన విత్తనాలను ఎరువులను సరఫరా చేయకుండా పరోక్షంగా నకిలీ విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తున్నట్లు కనబడుతున్నదని మరోవైపు పంటల పెట్టుబడి కోసం రుణాల ప్రక్రియ సైతం ప్రారంభించలేదని రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 తర్వాత చేస్తామని అనడంతో బ్యాంకర్లు తక్షణమే రైతులకు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని అన్నారు.కౌలు రైతులను నేటికీ గుర్తించకుండా తాత్సారం చేయడం తగదన్నారు.పంట పండించే ప్రతి రైతుకు పంట రుణం ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక ఆర్డీవో కార్యాలయ అధికారికి మెమోరాండం సమర్పించారు. పార్టీ మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాశుక్, మండల పట్టణ నాయకులు గజవెల్లి జగపతి, సాయి కుమార్, పాషా, కుక్కల యాకయ్య, జయ రణధీర్, జరీని, విజయ, సూరయ్యలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాచినపల్లిలో మాడల్ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

*దుగ్గొండి, జూన్ 10, ప్రభాతవార్త*



మండలంలోని నాచినపల్లి గ్రామంలో సోమవారం కామన్ సర్వీస్ సెంటర్ డిజిటలైజేషన్ ప్రక్రియ వరంగల్ జిల్లా సీఎస్ఇ డిస్ట్రిక్ మేనేజర్ ఆర్.లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు డిజిటలైజేషన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సెంటర్ ద్వారా బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవాలన్నారు. సీ సెంటర్ ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు వినియోగ సేవలు సామాజిక సంక్షేమ పథకాలు, ఆరోగ్య సంరక్షణ ఆర్థిక విద్య, వ్యవసాయ సేవలను అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రాజు, గట్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో యువతకు ప్రోత్సాహం

*నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త*



నర్సంపేట నిమోజకవర్గంలో చేరికల కార్యక్రమాన్ని నియోజకవర్గం వడ్డేపల్లి నర్సింహారాములు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలంలోని కల్‌నాయక్ తండా నుండి యువకులు వివిధ పార్టీలో నుండి బిజెపి పార్టీలోకి వరంగల్ జిల్లా నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కండువ కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు.బిజెపి పార్టీలోకి కల్‌నాయక్ తండా గ్రామానికి చెందిన గుగులోతు హరిచంద్ర ప్రసాద్, బానోతు రాజకుమార్, గుగులోతు సాగర్, బానోతు మహేందర్, ఆంగోతు కళ్యాణ్, జాటోతు రాజకుమార్, గుగులోతు హేమంత్, గుగులోతు అనిల్, గుగులోతు నగేష్, గుబులోతు అంజి, బానోతు దేవేందర్, బానోతు తరుణ్, వీరు, నరేష్, లకావత్ తరుణ్, ధారావత్ సంతోస్, గుగులోతు రాకేష్, బానోతు నవీన్, కుర్ర అనిల్ తదితరులు పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో అత్యధికంగా ఉన్న యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు.యువతకు ప్రోత్సాహం ఇస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పాలా కాపాడుకుంటానని చెప్పారు.యువతకు కూడా రాజకీయాల్లో ఎన్నో అవకాశాలు ఉంటాయని కావున యువత కూడా రాజకీయాల్లో చేరాలని చెప్పారు.ఇంకా ముందు ముందు చేరే యువతకు కూడా అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రమచంద్ర రెడ్డి, చెన్నారావుపేట మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, చెన్నారావుపేట మండల నాయకులు దుంకదువ్వ రంజిత్, ఎర్ర రాజు, బక్కతట్ల రవీందర్, మురహరి విజయ్, చెన్నారావుపేట మండల యువమోర్చా అధ్యక్షులు కొనుకటీ నవీన్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

*నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త*



అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్థానిక తహసీల్దార్ రాజేష్ చేతుల మీదుగా వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడంలో ప్రజల ఆగ్రహానికి గురై ప్రభుత్వం కోల్పోయిందని అదే దశలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన ఓటమి రాభోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజల ఆగ్రహానికి ఎంతటి వారైనా గురికాక తప్పదని ఆయన పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్‌కు హామీలను సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, నాయకులు శ్రీకాంత్, కోటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా బస్సుల నిర్వహణ..!





## అవస్థలు పడుతున్న ప్రయాణికులు

## మూడు గంటల పాటు కోదాడకు బస్సురాలేదు

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఖమ్మం పాత బస్టాండ్ నుండి పలు ప్రాంతాలకు బస్సుల నిర్వహణ అస్తవ్యస్థంగా తయారైందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఖమ్మం పాత బస్టాండ్ నుండే రాకపోకలు జరుపుతారు. సోమవారం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి కోదాడ వైపు వెళ్లేందుకు సాయంత్రం దాదాపు 3గంటల పాటు ఒక్క బస్సు కూడా రాలేదని ప్రయాణికులు పేర్కొన్నారు. దాంతో పెద్ద సంఖ్యలో కోదాడ వైపు వెళ్లె ప్రయాణికులంతా బస్టాండ్ వెలుపల ఇన్గేట్ సమీపంలో జాతర మాదిరిగా బస్సులకోసం ఎదురుచూస్తు నిలబడ్డారు. చంటి పిల్లలను వెంటపెట్టుకొని మహిళలు వృద్ధులు, బస్సులు సమయానికి రాకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఇది ఇలా ఉంటే మూడు గంటల పాటు ఒక్క బస్సు కూడా కోదాడ వెళ్లేందుకు రాకుండా మూడు గంటల తర్వాత ఒకే సారి ఆరు బస్సులు ఇటు కోదాడ డిపోకు చెందినవి అటు ఖమ్మం డిపోకు చెందినవి ఆర్టీసి బస్సుల ర్యాలీ మాదిరిగా ఒకే సారి బస్టాండ్లోకి వచ్చాయి. ప్రయాణికులంతా బస్టాండ్ ప్రాంగణమంతా బస్సుల కోసం పరుగులు తీసే దృశ్యం ఏదో జరిగిపోతుందనే అతృతతో పరుగులు తీస్తున్నట్లు అనిపించింది. వస్తే ఒకేసారి వరుసగా బస్సులు రావడం ఆగిపోతే ఒక్క బస్సు కూడా రాకుండా గంటల తరబడి ఆగిపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు కోదాడ డిపో ఇటు ఖమ్మం డిపోల నుండి నడిచే బస్సుల సమయాలను సమీక్షించుకొని అన్ని ఒకేసారి వచ్చే విధంగా కాకుండా ఒకటి తర్వాత ఒకటి ఒక అరగంట గ్యాప్తో నడిపిస్తే బాగుంటుందని ప్రయాణికులు సూచిస్తున్నారు. అలా నడిపితే ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఫ్రీ బస్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించినందున గంటల తరబడి ఆలస్యమైనా మహిళలు ఆర్టీసి బస్సు కోసమే వేచి ఉండటం కూడా ప్రయాణీకులు రద్దీని పెంచింది. ఇక బస్టాండ్ నుంచి బయలుదేరిన బస్సులు కొన్ని ఖమ్మం కాల్వఒడ్డులో ఆపకుండా వెళ్లిపోవడం పట్ల కూడా ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది డ్రైవర్లు కండక్టర్లు ఓపికతో ప్రయాణికులను ఎక్కించుకొని పోతుండగా కొంత మంది మాత్రం ప్రయాణీకులు ఆపే ప్రయత్నం చేసినా ఆపకుండా వెళ్లిపోతున్నారు. ఇది కోదాడ ఖమ్మం రూట్కు సంబంధించిన వ్యవహారం కాగా మిగిలిన రూట్లలోను సాధారణ స్టేజిల వద్ద కొంత మంది బస్సు డ్రైవర్లు ఆపకుండా వెళ్లిపోతున్నారంటూ ప్రయాణీకులు ఆరోపిసు_్తన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత ప్రయాణీకుల రద్దిని తట్టుకొని ఆర్టీసి సిబ్బంది పనిచేస్తున్నప్పటికి బస్సుల నిర్వహణ విషయం లో సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల విమర్శ లు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఆర్టీసి రిజినల్ మేనేజర్ సమీక్షించి చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



## నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన బీఈడీ విద్యార్థులకు అభినందనలు

### -ఐటిడిఏ పీవో ప్రతీక్జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

2022 -2024 విద్యాస ంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన బీఈడీ ఫైనల్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలతో గిరిజన బీఈడీ కళాశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో చివరి సెమిష్టర్ పరీక్షలకు 94 మంది విద్యార్థులు హాజరయ్యారని, వారిలో అందరూ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని అన్నారు. అందులో 7.79 సీజీపీఏతో కొప్పు మౌనిక ప్రథమ స్థానంలో, 7.76 సీజీపీఏతో వాంకు డోత్ సంతోష్కుమార్ ద్వితీయ స్థానంలో 7,68 సీజీపీఏ, పునేం తనుజ ద్వితీయ స్థానిక సాధించారని అన్నారు. యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన కళాశాల ప్రిన్సిపల్ వీరునాయక్ను అధ్యాపకులను డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మతో పాటు ఆయన అభినందనలు తెలిపారు.

ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి ఉపాధ్యాయ శిక్షణ కొరకు గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం గిరిజన బీఈడీ కళాశాల రాష్ట్రంలోనే అత్యుత్తమ శిక్షణ కళాశాలగా గుర్తింపు పొందిందని, కళాశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉంటుందని, ఉపాధ్యాయ పోటీ పరీక్షలలో కూడా గిరిజన బీఈడీ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు ప్రథమంగా ఉంటూ ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు. కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణతో పాటు జీవన నైపుణ్యాలు, నైతికత, మూర్తిమత్వ వికాసం, తదితర అంశాల పట్ల ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరిజన బీఈడీ కళాశాల పూర్తిస్థాయి వనరులతో అత్యుత్తమంగా నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఇతర అధికారుల సహాయ, సహకారాలు సూచనలతో మంచి ఫలితాలతో నిర్వహించబడుతుందని, ఇక ముందు కూడా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు మరింత సమిష్టి కృషితో ప్రిన్సిపల్, అధ్యాపకులు పనిచేయాలని తెలుపుతూ ఈ సందర్భంగా వారికి, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.


# సింగరేణిలో అధికారుల బదిలీలు

### - పలువురు ఏజీఎంలకు జీఎంలుగా పదోన్నతి బదిలీలు

**కొత్తగూడెం సింగరేణి, జూన్10 - ప్రభాతవార్త:**

సింగరేణిలో పలువురు అధికారులను బదిలీ చేయడంతో పాటు అడిషినల్ జనరల్మేనేజర్ (ఏజీఎం)లకు జనరల్ మేనేజర్లు (జీఎం)గా పదోన్నతులను కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. పర్సనల్ డిపార్టుమెంట్లో ఏజీఎంలుగా బాద్యతలను నిర్వహిస్తున్న శ్యాముల్ సుధాకర్, బెర్నెడెట్ నికోలస్లకు జీఎంలుగా పదోన్నతులను కల్పించారు. వీరిని డైరెక్టర్ (పా) శ్రీనివాస్కు రిపోర్టు చేయాల్సిందిగా తెలిపారు. నూతన జీఎం పర్సనల్, వెల్ఫేర్ అండ్ ఆర్సీగా నియమితులైన శ్యామూల్ సుధాకర్ బాద్యతలను స్వీకరించే వరకు ఇప్పటికే బాద్యతలను నిర్వహిస్తున్న బీఆర్.దీక్షితులు కొనసాగుతారని తెలిపారు.

- మరొక ఉత్తర్వులో ఈఅండ్ఎం విభాగంలో ఏజీఎంలు, డీజీఎంలుగా బాద్యతలను నిర్వహిస్తున్న వారిని బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. ఏజీఎంలు సోమయాజుల. వి.రామమూర్తి, పాలపర్తి ఎలీషాలను ఈఅండ్ఎం విభాగం జీఎంలుగా పదోన్నతిని కల్పిస్తు ఉత్తర్వులు ఇచ్చారు. బదిలీ అయిన అధికారులు, ప్రస్తుత అండ్ బదిలీ అయిన స్థానాల వివరాలు ఇలాః-అధికారిః పి.శామ్యూల్ సుధాకర్, ప్రస్తుత స్థానంః ఎండీ.



సింగరేణి సూపర్ బజార్ కొత్తగూడెం అండ్ ఎఫ్ ఏసీ జీఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ ఆర్సీ. బదిలీ స్థానంః జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సీ.

-అధికారిః బెర్నెడెట్ నికోలస్ ప్రస్తుతస్థానం ఏజీఎం(పర్సనల్), ఎడ్యుకేషన్, కార్పొరేట్, బదిలీ అయిన స్థానం జీఎం(పర్సనల్)ఎడ్యుకేషన్ కార్పొరేట్. ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.

-అధికారి సోమయాజుల.వి.రామమూర్తి ఏజీఎం (ఈఅండ్ఎం), ప్రస్తుతస్థానంః ఏరియా ఈఅండ్ఎం ఇంజినీర్, ఆర్జీ1. బదిలీస్థానం 0బై0 జీఎం (ఈఅండ్ఎం) టెక్నికల్ సర్వీసెస్, కార్పొరేట్కు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఈఅండ్ఎంకు రిపోర్టు చేయాలని పేర్కొన్నారు.

-పాలపర్తి ఎలీషా ఏజీఎం (ఈఅండ్ఎం) ప్రస్తుత స్థానం ఏరియా ఈఅండ్ఎం ఇంజినీర్ ఆర్జీ.3. బదిలీస్థానం 0బై0 జీఎం (ఈఅండ్ఎం) స్టోర్స్, కార్పొరేట్. డైరెక్టర్ ఆపరేషన్స్కు రిపోర్టు చేయాలని తెలిపారు.

-దాసరి వెంకటేశ్వరరావు డీజీఎం (ఈఅండ్ఎం) ప్రస్తుతస్థానం సీఎస్పీ.ఎస్ఆర్పీ. బదిలీ స్థానంః ఏరియా ఈఅండ్ఎం ఇంజినీర్, ఆర్జీ1. రిపోర్టు చేయాల్సింది జీఎం.ఆర్జీ1

- వై.విజయశేఖర బాబు డీజీఎం (ఈఅండ్ఎం) ప్రస్తుతస్థానం ఏరియా వర్క్షాప్, ఇల్లెందు.

బదిలీస్థానంః ఏరియా ఈఅండ్ఎం ఇంజినీర్ ఆర్జీ, 3 రిపోర్టు చేయాల్సింది జీఎం ఆర్జీ.3 ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయన్నారు.

## పూర్తి అయిన నూతన చట్టాలపై అవగాహన తరగతులు

### -ప్రతిభ కనపరిచిన అధికారులకు జ్ఞాపికను ప్రదానం చేసిన ఏఎస్పీ



**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోలీసు పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సీఐ పీ.నాగరాజు, ఎస్సై పీ.వీ.ఎన్.రావులు భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో గల పోలీసు అధికారులకు జూలై నుంచి అమలులోకి రానున్న నూతన చట్టాలపై అవగాహన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. కాగా ఈ అవగాహన శిక్షణ తరగతులు మంగళవారం ముగిసాయి. శిక్షణలో పాల్గొన్న వారికి ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. కొత్త చట్టాలు రావాల్సిన అవశ్యకత గురించి వివరించారు. అదేవిధంగా శిక్షణలో ప్రతిభ చూపిన అధికారులకు జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**-నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్,జూన్10,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందజేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే బీద ప్రజలకు సరైన సమయంలో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు. అదేవిధంగా ఆసుపత్రిల్లో ఎటువంటి సమస్య ఉన్నా తక్షణమే నా దృష్టికి తీసుకరావాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది రోగుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని దురుసుగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ వైద్యులతో కలసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## అంగన్వాడి సెంటర్లో మురిగిన కోడిగుడ్లు

**-గర్భిణీ, బాలింత మహిళలకు పంపిణీ**

**-పలువురికి అస్వస్థత**

బయ్యారం,జూన్10,ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేట రెండవ అంగన్వాడి సెంటర్లో సోమవారం మహిళలకు, బాలింతలకు పౌష్టికాహారం పేరుతో ప్రభుత్వం నుండి కోడిగ్రుడ్లు పంపిణీ చేయాల్సి ఉండగా మురిగిన కోడిగ్రుడ్లు పంపిణీ చేయడంతో వాటిని భుజించిన మహిళలు అస్వస్థతకు గురయ్యారు. మరికొంతమంది మహిళలు మురిగిన కోడిగుడ్లను సెంటర్ ఎదుట బయట పడవేసినట్లు సమాచారం. పౌష్టికాహారం పేరుతో నాసిరకం గ్రుడ్లు ఇవ్వడం ఏమిటని పలువురు మహిళలు శాపనార్థాలతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అంగన్వాడి టీచర్ మల్లికాంబను వివరణ కొరగా ప్రతినెలా ప్రతిసెంటర్‌కు టెండరుదారుడు నాసిరకం కోడిగుడ్లు ఇచ్చి బిల్లు పెట్టుకుంటున్నారని వీటి పంపిణీలో మా తప్పేమి లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు నాణ్యమైన కోడిగ్రుడ్లు సెంటర్‌కు ఇవ్వాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపరాదు

**-మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హతిరాం**

మరిపెడ,జూన్10,ప్రభాతవార్త



వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.హతిరాం వాహనదారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వేగం కన్న ప్రాణం మిన్నా అని మైనర్లు వాహనాలు నడిపితే రూ.25వేల జరిమానాతో పాటు జైలుశిక్ష అనుభవించక తప్పదన్నారు. వాహన ఓనర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దని, ట్రాక్టర్లకు తప్పనిసరిగా వెనకాల రేడియం స్టిక్కర్లు వేయించుకోవాలని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. గ్రామాల్లో అక్రమ వ్యాపారాలు జరిగితే పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సిఐ వెంట ఎస్సై తహెర్‌బాబా, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

**-700లీటర్ల బెల్లంపానకం ధ్వంసం**

**-ఎక్సైజ్ సిఐ చిరంజీవి**

మహబూబాబాద్,జూన్10,ప్రభాతవార్త



మున్సిపాలిటిలో ఎక్సైజ్ సిఐ జి.చిరంజీవి ఆధ్వర్యంలో సుందరయ్యనగర్, ఆర్టీసీ కాలనీల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గుడుంబా సేవించడం వలన అనేక అనార్థాలకు దారితీస్తుందని ప్రాణాలు పోయే ప్రమాధం కూడా ఉందన్నారు. ఇప్పటి నుండి ఎవరైనా సారాయి జోలికి వెళ్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో 700లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు జి.మౌనిక, ఆర్.కిరిటి, సిబ్బంది పాల్గొన్నారు.

## రామోజీరావు పత్రికారంగానికి ఎనలేని సేవలు చేశారు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్10,ప్రభాతవార్త



రామోజిరావు పత్రికా రంగానికి ఎనలేని సేవ చేశారని ఆయన మృతి చాలా బాధాకరం అని పేపర్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ అన్నారు. రామోజిరావు మృతి సందర్భంగా స్థానికంగా ఆయన చిత్రపటానికి అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన మహనీయుడు రామోజిరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శంకర్, సురేష్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యప్రసాద్, కార్యవర్గ సభ్యులు వెంకట్, ఇబ్రహిం, ముత్తయ్య, వీరన్న, సర్క్యూలేషన్ ఇంచార్జ్‌లు, పేపర్ బాయ్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-ప్రధానోపాద్యాయులు కిషన్‌నాయక్**



మహబూబాబాద్,జూన్10,ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జమాండ్లపల్లి ఎంపిపిఎస్, జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలల ప్రధానోపాద్యాయులు గుగులోతు కిషన్‌నాయక్, సమ్మెట వెంకటేశ్వర్లులు అన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా బడిఈడు పిల్లలను, బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని తల్లితండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఉపాధ్యాయ బృందంచే నాణ్యమైన విద్య లభిస్తుందని అదేవిధంగా పాఠశాలల్లో వారానికి మూడురోజులు కోడిగుడ్లు, రాగాజావ, ఉచిత దుస్తులు, ఉచిత పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శపాఠశాల కమిటీ ఛైర్మన్‌లు డి.ఉమ, సునిత, ఉపాధ్యాయ బృందం ప్రభావతిదేవి, మహేశ్వర్, సరిత, బ్రహ్మం, మధుసూదనాచారి, తిరుపతమ్మ, అనిత, వెంకటమ్మ, కల్పన, భారతమ్మ, వసంత, సునిత తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## విత్తనషాపుల్లో పోలీస్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు

బయ్యారం,జూన్10,ప్రభాతవార్త



మండలంలోని రైతుమిత్ర విత్తనషాపు, రామచంద్రాపురంలోని సనా ట్రేడర్స్, శ్రీరామ ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ టీం సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఏవో రాంజి ఫార్మా డిటెయిల్ రిజిస్టర్, ఇన్వాయిస్ బిల్స్, క్యాష్ బిల్స్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, స్టాక్‌బోర్డు, ధరపట్టికలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం టాస్క్‌ఫోర్స్ టీం ఎస్సై జి.ఉపేందర్ మాట్లాడుతూ దుకాణ యజమానులు రోజువారిగా స్టాక్‌బోర్డు మెంటెన్ చేయాలని, ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బాలాజిపేట, గౌరారం, నర్సాతండా, చొక్లతండా, సంగ్యతండాల్లో మొబైల్ వాహనాల మీద అపరిచిత వ్యక్తులు వచ్చి అమాయక రైతులకు పత్తి, మిరప విత్తనాలు అమ్ముచున్నారని రైతులు జాగ్రత్తగా ఉండి వారిని పట్టించినట్లైతే పట్టించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ విస్తరణ అధికారి సురష్, కానిస్టేబుల్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

బయ్యారం,జూన్10,ప్రభాతవార్త



నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ఫీజు ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల, కళాశాలల్లో ఫీజుల దోపిడి పెరిగిపోయిందని వెంటనే వాటిని అరికట్టి ఫీజునియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ డిమాండ్ చేశారు. సోమవారం శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీగా వసూలు చేస్తున్నారన్నారు. 1994 సంవత్సరంలో జీవో నెంబర్ ఒకటి ప్రకారం ఎలాంటి లాభాలు లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలనే జివో ఉన్నప్పటికి ప్రైవేట్ యాజమాన్యం జీవోను కాలరాస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కార్తిక్, శ్రీరామ్, మహేందర్, సంతోష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదెలు మృతి

కురవి,జూన్10,ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌తో రెండు పాడిగేదెలు మృతిచెందిన సంఘటన మండలంలోని కందికొండ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం రోజువారిగా గేదెలను మేతకోసం వ్యవసాయ బావుల వద్దకు తీసుకెళ్తుండగా ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ తీగెలు తెగిపడడంతో ప్రమాధవశాత్తు గేదెలు విద్యుత్ తీగెలను తాకడంతో విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. గేదెల విలువ సుమారు లక్ష రూపాయాలు ఉంటాయని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగెలు తెగిపడకుండా జాగ్రత్తపడాలని వారి నిర్లక్ష్యం వల్లే పశువులు విద్యుత్‌ఘాతానికి గురై మరణిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

చెన్నారావుపేట, జూన్ 10, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని చెన్నారావుపేట మండల తహసీల్దార్‌కు సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వినతిపత్రం అందించారు. అనంతరం ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు ఆరు నెలలు అవుతున్నా మీరు ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసినారు మీరు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు. వృద్దులకు 4వేల పెన్షన్ ఇవ్వాలని వికలాంగులకు ఆరువేల పెన్షన్ ఇవ్వాలని ప్రతి మహిళకు నెలకు 2500 చేసిన వాగ్ధానములు అమలు చేయాలని, గ్యాస్ సిలిండర్‌కు రూ. 500కు నేరుగా లబ్ధిదారులకు అందించాలని రెండు లక్షల రైతుల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, కౌలు రైతులకు రైతుబంధు, కౌలు రైతులకు చేసిన వాగ్దానాలు అమలు చేయాలని, వ్యవసాయ సీజన్



ప్రారంభం అవుతున్న కారణంగా అన్ని బ్యాంకులలో పంట రుణాలు తక్షణమే ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో చేసిన వాగ్దానం సంవత్సరానికి రూ. 12000 అమలు చేయాలని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, బస్సుల సంఖ్య పెంచాలి, పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలి ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు తక్షణమే చర్య తీసుకోవాలి సామాన్య విద్యార్థులకు అందుబాటులో లేని ప్రైవేటు విద్యా వ్యవస్థను రద్దు చేయాలని, రాష్ట్రంలో ఉద్యోగ క్యాలెండర్ తక్షణమే ప్రకటించాలని ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేటు రంగంలో కాకుండా ప్రభుత్వ రంగంలో కాకుండా ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ కల్పన చర్యలు తక్షణమే చేపట్టాలి, ఇందిరమ్మ గృహ నిర్మాణ కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికి ఇండ్లు వెంటనే మంజూరు చేయాలి, పోడు వ్యవసాయం పరిరక్షించేందుకు తక్షణమే పోడు వ్యవసాయదారులకు పట్టాలు ఇవ్వాలని అరెస్టు రెవెన్యూ అధికారుల దాడుల నుండి పోడు రైతులకు రక్షణ కల్పించారు. రేషన్ కార్డులేని వారందరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని, లావుని పట్టా భూములకు పట్టాలి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, సాంబయ్య, అచ్చానాయక్, గోరెమియ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## భగీరథ నల్లా కనెక్షన్ ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:




జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లపై ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం ఎన్ఐటి దర్గా రోడ్‌లోని డిఆర్డీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మొబైల్ అప్లికేషన్ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జల జవన్ మిషన్ ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు మేరకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని, ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా నుండి మొబైల్ అప్లికేషన్‌పై హైదరాబాద్‌లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లచే ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్పై వివరించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈ, ఇంచార్జి డిపిఓ రామిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వెంకట రమణ రెడ్డి, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-చివరి తేదీ ఈనెల 15-30న ప్రధానం**

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ, విశ్వబ్రాహ్మణ వదే పురోహిత పాఠశాల వేములవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న దివంగత పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు - 2024ను పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసినవారి నుండి జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజురాజ్ కుమార్, కన్వీనర్ డాక్టర్ వలబోజు మోహన్ రావు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని. పూర్తి వివరాలకు 9100174351, 9441261585 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఎంపకైన పురస్కార గ్రహీతలకు ఈనెల 30న కరీంనగర్‌లో నిర్వహించే కార్యక్రమలో పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు.

## హన్మకొండలో వింత సంఘటన

**-అవాక్కయిన జనం**

వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:



హనుమకొండలో వింత ఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే హనుమకొండ పట్టణంలోని రెండవ డివిజనన రెడ్డి పురం కోవెలకుంటలో ఓ వ్యక్తి సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి 12 గంటల వరకు నీటిలోనే ఉండగా అది గమనించిన స్థానికులు స్థానిక కేయూ పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరకున్న 108 సిబ్బంది, పోలీసులు స్థానికుల సహాయంతో ఆ వ్యక్తి మృతి చెంది ఉన్నాడనే కోణంతో ఒకరి చేతి మరొకరు పట్టుకొని బయటకి తీసే క్రమంలో అతను బతికి ఉండడం గమనర్హం. కాగా నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఓ వ్యక్తి చెరువులోకి దిగి పడుకోవడంతో అది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు స్థానికుల సహాయంతో ఆ వ్యక్తిని చనిపోయాడని బయటికి తీస్తున్న క్రమంలో తాను లేవడంతో పోలీసులు అవాక్కయ్యారు. పోలీసుల సమయం, 108 సిబ్బంది, అలాగే స్థానికుల సమయం వృధా చేయడంతో కేయూ పోలీసులు ఆ వ్యక్తిని అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు.

## ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమం

**-వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**-బడిబాట కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్**

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలనే సంకల్పంతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో ఈనెల 6 నుంచి 19 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బడిబాట కార్యక్రమ గోపప్రతికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా బాల కార్మికులు బీడీ ఈడు పిల్లలు పాఠశాలల్లో ఉండే విధంగా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వాసంతి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈ, ఇంచార్జి డిపిఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సీతం దత్తు, కృష్ణవేణి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నూతన విద్యార్థుల నమోదుకై బడిబాట

నెల్లికుదురు,జూన్ 10, ప్రభాతవార్త



బడిఈడు కలిగిన నూతన విద్యార్థుల నమోదుకై ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 6నుండి 19వరకు తమ పాఠశాల పరిధిలో చేపడుతూ విద్యార్థుల నమోదుకై చేపడుతున్నట్లు రత్తిరాంతండ శివారు హనుమంతు తండ ప్రాథమిక పాఠశాల ఎచ్ఎం కోమల తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....పాఠశాల పరిధిలోని బడిఈడు పిల్లల తల్లితండ్రులను కలుస్తూ విద్యార్థులకోసం అందచేస్తున్న సంక్షేమపథకాలు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫాం, సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమాలను విద్యార్ధుల తల్లితండ్రులకు తెలియచేస్తూ విద్యార్ధుల నమోదుకై విశ్వప్రయత్నాలు చేస్తు, నూతన అడ్మిషన్లను ఈ నెల 19వరకు నమోదు చేసుకుంటామన్నారు. కాగ సోమవారం పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ గుగులోతు బుజ్జి, ఎస్ఎచ్‌జి వెంకటయ్య, విఓఏ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టండి

నర్సింహులపేట, జూన్ 10, ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధిపై గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఉండి సమస్యలను తెలుసుకుంటూ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టండని ఈఓపిఆర్‌డి సోంలాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల దృష్టి ఎన్నికల కోడ్ ముగిసినందున గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించపోవడం జరిగిందని, కోడ్ ముగియడంతో అధికారులు ప్రతిరోజు గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## కేతన్ స్కూల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



హనుమకొండ హంటర్ రోడ్డు న్యూశాయంపేటలో కేతన్ స్కూల్ స్కూల్ ఆఫ్ ఎక్సలెంట్స్ నూతన స్కూల్‌ను సోమవారం స్థానిక 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యా విధానంలో నూతన ఓవరడికి శ్రీకారం చుడుతున్న కరస్పాండెంట్ టీ. ఈశ్వర్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. ఈ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చక్కని విద్యను బోధించి తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలను వమ్ము చేయకుండా విద్యార్థులను తీర్చిదిద్దేలా వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత, టీచర్స్ రాధిక, స్వప్న, పెరుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోటివేటర్ ట్రాక్టర్ క్రిందపడి బాలుడి మృతి

## -గ్రామంలో అలుముకున్న విశాదఛాయలు

నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు రోటివేటర్ ట్రాక్టర్ క్రింద ఓ బాలుడుపడి అక్కడిక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని గోవిందాపూర్ శివారు లైన్‌తండాలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం గుగులోతు రాజు-యశోద కుమారుడు బాలు(12) తండ్రి తన సొంత వ్యవసాయ భూమిలో రోటివేటర్ ద్వారా భూమిని చదును చేస్తుండగా ట్రాక్టర్‌పై కూర్చున్న బాలు ప్రమాదవశాత్తు రోటివేటర్ ట్రాక్టర్ క్రింద పడటంతో నుజ్జు నుజ్జయి అక్కడికక్కడే మృతిచెందాడు. బాలుడి మృతితో గ్రామంలోని విశాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు కన్నీటి పర్యాంతమయ్యారు. మృతుడి తల్లి యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రామారావు పేర్కొన్నారు.



## కుటుంబ సభ్యుల మందలింపుతో మనస్తాపానికి గురై ఆత్మహత్య

నడికూడ,(ప్రభాతవార్త):

కుటుంబ సభ్యులు మందలించినందుకు మనస్తాపానికి గురై చెలుమల్ల సాంబరెడ్డి వయస్సు 55 అనే వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన ఘటన నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సాంబరెడ్డి గత మూడు సంవత్సరాలుగా షుగర్,బీపివ్యాధితో బాధపడుతున్నాడు. మందులు కూడా వాడుతున్నాడు. వృత్తి రీత్యా వ్యవసాయ కుటుంబం కావడం తన భార్య సులోచన తన కుమారుడు ఒకే ఇంట్లో ఉంటున్నారు. తను ఆదివారం సాయంత్రం సమయంలో మద్యం సేవించి ఇంటికి రావడంతో షుగర్,బిపికి సంబంధించిన మందులు వాడుతూ మద్యం ఎందుకు తాగుతున్నావని కుటుంబ సభ్యులు మందలించారు దాంతో సోమవారం ఉదయమే ఇంటి నుండి బయటకు వెళ్లాడు ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు సాంబరెడ్డి కోసం వెతుకుచుండగా మధ్యాహ్న సమయంలో గ్రామ శివారులో ఉన్న ఒకరి వ్యవసాయ భూమి వద్ద గల చెట్టుకు తన లుంగీతో ఉరివేసుకున్నాడని తెలియడంతో వెళ్లి చూసేసరికి చనిపోయి ఉన్నాడు. మద్యం తాగుతున్నావని మందలించినందుకు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని తన భార్య అగు సులోచన తదుపరి చర్యల కోసం పరకాల పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సాంబరెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమ సమయం నుండి పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగి గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపిలో చేరారు. ఒక సారి మల్లక్కపేటలోని హనుమాన్ టెంపుల్ చైర్మన్‌గా చేశారు. సాంబరెడ్డి మృతి పట్ల పలువురు నాయకులు,గ్రామస్తులు సంతాపం తెలుపుతున్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

తిరుమలగిరి ప్రభాతవార్త:



త్వరలో జరగబోయే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నాగారం సీఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చెక్ పోస్ట్‌ను తిరుమలగిరి ఎక్స్ రోడ్ తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాలుగు జిల్లాలకు కూడలి అయిన తిరుమలగిరి తెలంగాణ చౌరస్తా వద్ద ఇతర ప్రాంతాల నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న వాహనాలతో పాటు ఎలాంటి అనుమతి లేకుండా గోవులను తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేసి రశీదులను పరిశీలించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి తమ సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తున్నామని చెప్పారు. ఎవరైనా అక్రమంగా గోవులతో పాటు ఇతర సామాగ్రిని తరలిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ, అర్వపల్లి ఏఎస్ఐ రామకోటితో పాటు సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూర్ (ప్రభాతవార్త):

మోత్కూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మోత్కూర్ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజే శారు. సానుకూలంగా స్పందించి రెవెన్యూ డివిజన్‌కై నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రైతుబంధు భరోసా సొమ్ము రైతుల ఖాతాలో జమ చేయాలి

### జిల్లా రక్షణ సమితి అధ్యక్షుడు కిషన్‌రావు

నడికూడ,(ప్రభాతవార్త):

వానాకాలం పంటలకు సబంధించి రైతుభరోసా సాయాన్ని రైతుల ఖాతాలో జమ చేయాలని రైతు రక్షణ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. మృగశిర కార్తీ రావడం రైతులు విత్తనాలు,ఎరువులు తెచుకోవడం జరుగుతుందం కాబట్టి ప్రభుత్వం ముందుగానే రైతులను ఆదుకోవాలన్నారు. అదికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.

## గ్రామీణ వైద్యులకు చట్ట భద్రత కలిపించాలని ధర్నా, ర్యాలీ

శాలిగౌరారం ప్రభాతవార్త:




రాత్రనక, పగలనక గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామాలలో పనిచేసే ఆర్ఎంపీ డాక్టర్లకు చట్టభద్రత కలిపించాలని కోరుతూ శాలిగౌరారం మండల ఆర్ఎంపీ వైద్యులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వైస్సార్ ప్రభుత్వంలో ఆర్ఎంపీలకు ప్యారామెడికల్ శిక్షణ ఇప్పించారని, తమకు చట్ట బద్దత కలిపించే సమయంలో సీఎం రాజశేకర్ రెడ్డి మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు గ్రామీణ వైద్యులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని వృత్తిరీత్యా మాకు సహకారం ఉన్నప్పుడే గ్రామాల్లో ప్రజలకు మేము వైద్యం అందించగలమని తెలిపారు. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సీనియర్ ఆర్ఎంపీ వీపూరి పరాంకుశం, గౌరవ అధ్యక్షులు దునక వెంకన్న, బందారు ధనుంజయ, మాదు వెంకన్న, అశోకా చారి, దామెర్ల శ్రీనివాస్, జెబ్బార్, దొనకొండ అంజయ్య, స్వామి, వీరాచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## 12న ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో ఈనెల 12న వాహనాల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన ఒక లారీతో సహ పలు వాహనాలకు ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు నిర్దేశిత డిపాజిట్ల మొత్తాన్ని చెల్లించి వేలంలో పాల్గొనాలని, వేలంలో పాల్గొనే వారు స్వయంగా వాహనాలను చూసుకొని హాజరు కావాలని కోరారు.

## కోళ్ళ ఫారం బారి నుండి రక్షించండి

### -కలెక్టర్‌ను అభ్యర్థించిన పన్యానాయక్ తండా వాసులు

రాయపర్తి ప్రభాతవార్త:

కోళ్ళ ఫారం బారి నుండి మమ్మల్ని రక్షించండని కలెక్టర్‌ను తండా వాసులు కోరారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పన్యానాయక్ తండా గ్రామ పరిధిలో గృహ నివాసాలకు దగ్గరగా నిర్మిస్తున్న భారీ కోళ్ల ఫారాన్ని వెంటనే రద్దు చేయాలని తండవాసులు సోమవారం ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ప్రావీణ్యని కోరారు. కలెక్టర్ దీనికి స్పందించి రాయపర్తి మండల తహసిల్దార్‌కి కోళ్ళ ఫారాన్ని పరిశీలించి వెంటనే సీజ్ చేయండని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య క్రాంతి, మాజీ ఎంపీటీసీ మాలోతు దేశాం, నాయకులు భూక్యా ధరం సింగ్, డాక్టర్ భూక్యా రాజారాం నాయక్, భూక్యా రవి, నూనావత్ కిషన్, భూక్యా కమల్ సింగ్, భూక్యా బుచ్చన్న, భూక్యా గోపాల్, మూడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నుండి సాంబయ్య సస్పెండ్

నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ పార్టీని బదనం చేసే ప్రయత్నం చేస్తున్న మండలంలోని ఆసరవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండెబోయిన సాంబయ్యను పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు క్లస్టర్ ఇంచార్జి మాలోతు మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు జలగం రాజు పేర్కొన్నారు. ఇక నుంచి కాంగ్రెస్ పార్టీకి సాంబయ్యకు ఎలాంటి సంబంధం లేదని వారు పేర్కొన్నారు.

## రోడ్డుపై ఆరబోసిన వడ్లు అపహరణ

పర్వతగిరి, జూన్ 10, ప్రభాతవార్త



రోడ్డుపై ఆరబోసిన వడ్లు అపహరణకు గురైన సంఘటన మండలంలోని ఇస్లావత్‌తండా-ముంజలకుంటతండ రోడ్డులో నెలకొంది. శనివారం రాత్రి సమయంలో మంగల్‌బోడ్ తండాకు చెందిన రైతులు మాలోతు సంతోష్, మాలోతు వీరన్నలకు చెందిన వడ్లను ఇస్లావత్‌తండా-ముంజలకుంటతండా రోడ్డు పక్కన ఆరబెట్టి కుప్ప పోసిన వడ్లను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించిన విషయమై మాలోతు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పర్వతగిరి ఎస్ఐ జీ.వెంకన్న తెలిపారు.

## పర్వతగిరిలో నాటుసార పట్టివేత

పర్వతగిరి, జూన్ 10, ప్రభాతవార్త

నాటుసారా పట్టుబడిన సంఘటన సోమవారం పర్వతగిరి చౌరస్తాలో చోటు చేసుకుంది. నాటుసారును అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పర్వతగిరి పోలీసులు మండల కేంద్రంలోని చౌరస్తాలో రూ.14,400 విలువ కలిగిన నాటుసారాను పట్టుకున్నట్లు సీఐ ఈ.శ్రీనివాస్, ఎస్ఐ జీ.వెంకన్న తెలిపారు. నిందితులైన మైబునాయక్‌తండాకు చెందిన బానోతు లక్ష్మి, బాదావత్ పున్నమ్మ, భూక్య వీరమ్మ, బాదావత్ బానోతు తారమ్మ, బానోతు రూప్లీ అను ఆరగురు మహిళలను పట్టుకొని 36 లీటర్ల నాటుసారును స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# మంచినీటి సరఫరా ప్రక్రియకు పక్కాగా ఇంటింటి సర్వే జరగాలి

మొదటి పేజి తరువాయి

సర్వే ప్రక్రియ పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం గణపురం మండలంలోని కర్కపల్లి ఎస్సీ కాలనిలో నేటి నుండి ప్రారంభమైన మంచి నీటి సరఫరా సర్వే ప్రక్రియను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు. రానున్న 10 రోజుల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తిగా కావాలని అన్నారు. సర్వేలో ప్రతి ఇల్లు సర్వే చేయాలని సూచించారు. సమస్యలు, లోపాలను క్షేత్రస్థాయిలో వివరాలు సేకరణ చేయనున్నట్లు తెలిపారు. ఇంటింటికి మంచినీరు అందించేందుకు జిల్లాలో దాదాపు 97,791 వేల ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియలో వివరాలు నమోదుకు ఎంత సమయం పడుతుందన్నది నమోదు చేస్తున్న వివరాలను ఆయన పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఏ ఒక్క ఇల్లు విడిచిపెట్టకుండా అన్ని ఇళ్ళు సర్వే చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చాలా ఇళ్లకు నీరు అందడం లేదని, పైపులైన్లు పగిలిపోయి, వాల్వ్ లీకేజీలతో నారు వృదా అవుతుందనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో జిల్లాలోని 241 గ్రామ పంచాయితీలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటిని సర్వే చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా సర్వే 10 రోజుల్లోగా పూర్తి చేసి మిషన్ భగీరథ యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సర్వే నిర్వహణలో పంచాయితీ కార్యదర్శులు, ఐకెపి, వ్యవసాయ శాఖ ఏఈవోలు, గ్రామీణాభివృద్ధి క్షేత్రస్థాయి సిబ్బంది, అంగన్వాడీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొనున్నారని అన్నారు. సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీల్లో ప్రతి ఇంటి యాజమాని పేరు, చిరునామా, నల్లా ఫోటోలను సర్వేలో తీసుకుంటారని తెలిపారు. సర్వే ప్రక్రియకు ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. మంచినీటి సరఫరా తీరుతేన్నులను తెలుసుకునేందుకు అలాగే ప్రజలు నీటిని



ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారు, ఎక్కడైనా నీటి సమస్య ఉందా ఏదైనా కాలనీలకు నీరు సరఫరా చేయాలా అనే అంశాలపై పూర్తి వివరాలు సేకరిస్తారని తెలిపారు. వీటన్నింటికి ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి పది రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా వివరాలు తెలుసుకున్న అధికారులు, యాజమాని పేరు, చిరునామా, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ తో సహా కుటుంబ సభ్యుల వివరాలు, సరిపడా నీళ్లు వస్తున్నాయా లేదా తదితర 11 రకాల వివరాలు సేకరిస్తారనాన్నరు. వీటన్నింటినీ తొలుత గ్రామ, మండల స్థాయిలో క్రోడీకరించి ఆపై ప్రభుత్వానికి నివేదిక అంది స్తామని, ఈ వివరాలను పారదర్శకంగా యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తారన్నారు. సర్వే వల్ల రానున్న రోజుల్లో తాగునీటి సమస్యకు పరి ష్కారం లభించనుందని అన్నారు. సర్వేపై ప్రతిరోజు నివేదికలు అంద జేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ నరేష్, ఎంపిడిఓ భాస్కర్, ఏపివో, ఈసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకతీత తాత్కాలికంగా నిలుపుదల

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రాజెక్టు నిర్మాణ పనులకు సేకరిస్తున్న ఇసుకతీతను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ప్రజలకు హామీ ఇచ్చారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో దేవరుప్పుల మండల ప్రజలు ఇసుకతీతపై జిల్లా కలెక్టర్‌కు ప్రజాప్రతినిధులతో కలిసి వచ్చి విజ్ఞాపన అందచేశారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి చెక్‌డ్యాం నుంచి సేకరిస్తున్న ఇసుకను నిలుపుదల చేయించాలని కలెక్టర్‌ను కోరారు. ఇసుకతీత ద్వారా మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని పంట పొలాలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని, ఇసకతీతను నిలుపుదల చేయించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు హామీ ఇస్తూ ఇసుకతీతను తాత్కాలిక నిలు పుదల చేయిస్తామన్నారు. భూగర్భజలాలు ఇంకిపోకుండా పంట



పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్, ఆర్డీవో కొమురయ్య, వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలశాఖ, గనుల శాఖ అధికారుల సాంకేతిక బృందం పర్య టిస్తుందని, అధికారుల బృందం అందచేసిన నివేదిక ఆధారంగా చర్యలు తీసు కుంటామన్నారు. ఈ గ్రేవెన్స్‌డేలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, జిల్లా అధికారులు, దేవరుప్పుల మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి సత్వర చర్యలు చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.మొత్తం 111 దరఖాస్తులను స్వీకరించారు.శాఖల వారిగా ఉన్న వివరాలు ఇవి మున్సిపల్ శాఖ 17, భూ సర్వే 02, డిఈఓ 05, మెడికల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ 02, జిల్లా పంచాయతీరాజ్ 03, ఎస్‌సి డెవలప్మెంట్ 01, ఆర్‌డిఓ 06, ఏంజీఎం సూపరింటెండ్ 03, తహశీల్ కార్యాలయానికి ధర్మసాగర్, కాజీపేట చెరో 05, రెసిడెన్షియల్ ఆర్‌సిఓ 02, దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్, డిఆర్‌డిఓ పి.డి నాగ పద్మజతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా మున్సిపల్, భూ సర్వే, ల్యాండ్ రీకార్డ్స్ రెవెన్యూ, మెడికల్ అండ్ హెల్త్ పరిధిలోని వచ్చిన అన్ని సమస్యల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వారి వారి సమస్యలను వెంటనే పరిష్క రించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ నగా పద్మజ, డిఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు, జడ్‌పిసిఈఓ వేధావతి, జిఎం ఇండస్ట్రీస్ జి.ఎం హరిప్రసాద్, సివిల్ సప్లైస్ ఇన్చార్జ్ నరసింహ రావు, ఐ అండ్ పిఆర్ డిఈ భూపాల్, ఎడ్యుకేషన్ సూపరిండెంట్ శ్రీనివాస్ మరియు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన హోంగార్డును సన్మానించిన ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

మొగుళ్ళపల్లి పోలీసు స్టేషన్లో హోమ్‌గార్డుగా విధులు నిర్వహిస్తూ, పదవీ విరమణ పొందిన ఎన్. నారాయణ స్వామి ని జిల్లా పోలీసు కార్యా లయంలో ఎస్పి కిరణ్ ఖరే సోమవారం ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ...విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో విధులు నిర్వ ర్తించారని, సుదీర్ఘ కాలం 30 ఏళ్ల పాటు కేటాయించిన అన్ని విధులు చక్కగా నిర్వర్తించడం అభినంద నీయ మన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఎస్పి ఆకాంక్షించారు.



## ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించి, విచారణ జరిపి, కేసులు నమోదు చేయడంతో పాటు ప్రజలకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించి, 16 మంది బాధితుల నుంచి ఎస్పి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... బాధితులకు న్యాయం అందించే విషయంలో పటిష్టంగా పని చేయాలని అన్నారు. చట్టాలను అతిక్రమించే వారు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను సహించబోమని హెచ్చరించారు. భూ తగాదాల విషయంలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, కోర్టు కేసులలో ఉన్న భూ తగాదాల విషయంలో కోర్టుల ఆదేశాలకు అను గుణంగా నడుచుకోవాలని సూచించిన ఎస్పి, బాధితుల సమస్యలను సాధ్య మైనంత త్వరగా పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*




ప్రజావాణి కార్యక్రమంలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 52 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు ఆయన ఎండార్స్మెంట్ చేశామని ఆయన పేర్కొన్నారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,జూన్10,ప్రభాతవార్త*



ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ధరఖాస్తులను సత్వ రమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబందిత అధికారులను ఆదే శించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. కాగా డోర్నకల్‌కు చెందిన సుజాత గత 2019 నుండి తమకు చెందిన భూమి సమస్యను పరిష్క రించాలని ప్రజావాణిలో అనేకసార్లు ధరఖాస్తులు సమర్పించానని ఇప్పటి వరకు అట్టి సమస్య పరిష్కారం కాలేదని పూర్తి విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ఎదుట గోడు వెల్లబుచ్చారు. ప్రజా వాణిలో మొత్తం 113ధరఖాస్తులు వచ్చాయని అట్టి ధరఖాస్తులను పరిష్కార నిమిత్తం సంబందిత అధికారులను ఇచ్చినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, జెడ్పీసీఈవో నర్మద, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.